
కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
సోమవారం 02, మార్చి 2026 16 పేజీలు



3వ పేజీలో...

# అడవిబాట నుంచి అన్న ఒడికి..

45 ఏళ్ల తర్వాత పెద్దపల్లిలో అభయ్ భావోద్వేగ కలయిక

రూ.2 కోట్ల రివార్డు ఉన్న మావోయిస్టు నేత..

ఎస్పీ ప్రొటెక్షన్‌తో స్వగ్రామ ప్రవేశం

తపంచా నుంచి ఏకే-47 వరకు..

ఇక శాంతి మార్గంలో అభయ్ కొత్త అడుగు

కిషన్ జీ తమ్ముడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు అభయ్..



# డ్యాన్స్ బేబీ.. డ్యాన్స్..!

2లో..

## రిటైర్మెంట్ ఫంక్షన్‌లో జబర్దస్త్ రచ్చ..!

## జిల్లా కేంద్రంలో వింత ఘటన..

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ అంటే సాధారణంగా కన్నీటి వీడ్కోలు,సన్మానాలు ఉంటాయి. కానీ కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన ఒక వీడ్కోలు సభ మాత్రం అందుకు భిన్నంగా, వివాదాస్పదంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ వీడియోలు సోషల్ మీడియా వేదికగా బయటకు రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది...

**జబర్దస్త్ టీంతో జోరు:**

రిటైర్మెంట్ ఫంక్షన్‌కు ఏకంగా జబర్దస్త్ ఆర్టిస్టులను,డ్యాన్సర్లనుపిలిపించి డిస్కో డ్యాన్స్‌లు చేయించడం చర్చనీయాంశమైంది. స్టేజీపై అమ్మాయిలతో అర్ధనగ్న వేషధారణలతో డాన్సులు చేయించారని,వాటిని చూసి అధికారులు ఎంజాయ్ చేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి..

**ప్రోటోకాల్ గాలికొదిలేశారా...?:**

ఒక కింది స్థాయి అధికారి, ఏకంగా ఉన్నత స్థాయి అధికారి చేయి పట్టుకుని లాగుతూ డాన్స్‌కు పిలవడం క్రమశిక్షణారాహిత్యానికి పరాకాష్టగా నిలిచిందనే ఆరోపణలు లేకపోలేదు..ఈ విషయంపై ఆ శాఖ ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి మరి..

**రక్షకులే ఇలా చేస్తే...?:**

సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన సదరు శాఖ అధికారులే ఇలాంటి కార్యక్రమాలు



2లో..

## మరో మావోయిస్టు అగ్రనేత సాంబయ్యతో పాటు 15మంది సరెండర్



## ముంచుకొస్తున్న గడువు.. ఇక 30రోజులే..

# ఇబ్బడి.. ముబ్బడిగా లొంగుబాట్లు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

దేశ అంతర్గత భద్రతకు విప్లవపార్టీలతో ముప్పు పొంచి ఉందన్న ఇంటలిజెన్స్ వర్గాల బలమైన సమాచారంతో భారత ప్రభుత్వం 16రాష్ట్ర ప్రభుత్వాలను ఒక్కసారిగా మేల్కొలిపి మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థలను కూకటివేళ్లతో పీకిపాడేస్తామంటూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఏ ముహూర్తంలో నిర్ణయం తీసుకున్నాడో.. 2024 జనవరి 1నుండి ఆపరేషన్ కగార్ ప్రారంభించడంతో కేంద్రం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల భద్రత బలగాలు



2వ పేజీలో...

# మంత్రి సమీక్షకు అధికారుల డుమ్మా

**ఆగ్రహం వ్యక్తం చేసిన అమాత్యులు**

**గోదావరి పుష్కరాలపై మంత్రి లక్ష్మణ్ కుమార్ సమావేశం**

**ప్రధాన శాఖల అధికారులు హాజరుకాని వైనం**

**గతంలో కూడా సమావేశానికి హాజరుకాని పలు శాఖల అధికారులు**

**ఆరా తీస్తున్న ఇంటెలిజెన్స్ అధికారులు**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ ఫలాలు సామాన్య ప్రజలకు దరి చేరడంతో పాటు ,అభివృద్ధి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు పూర్తి అయ్యేలా సంబంధిత శాఖ మంత్రులు పాటు, ఉన్నతాధికారుల తో సమీక్షలు నిర్వహించి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తున్నప్పటికీ అనేక ప్రాంతాలలో సంక్షేమ ఫలాలు గాని, అభివృద్ధి గాని సమావేశా లవరకే పరిమితం అవుతుంది కానీ అమలులోకి రావడం లేదని పలువురు విమర్శిస్తున్నారు . ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు తో పాటు, నూతన అభివృద్ధి పనులు కొన్ని శాఖల

## మంత్రి సమీక్షకు అధికారుల డుమ్మా

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికారులు నిబద్ధతతో చేస్తున్నప్పటికీ, మరి కొన్ని శాఖల అధికారులు మాత్రం ఎలాంటి పర్యవేక్షణలో, డివిజన్ స్థాయి మండల స్థాయి పర్యటనలు చేయకుండానే , క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించకుండానే పేపర్లలో రికార్డులలో నమోదు చేస్తూ తప్పుడు తలకల సమాచారాలతో పాటు మామా అనిపిస్తున్నట్లు పలు శాఖల అధికారుల పేర్కొనడం గమనార్హం. కాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశం మందిరంలో శనివారం గత నెల 28న సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 2027 గోదావరి పుష్కరాల సంబంధించి పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల వసతులతో పాటు రవాణా, గోదావరి స్థానం, దర్శనం, వాహనాల పార్కింగ్, టాపిక్, వైద్య సౌకర్యాల తో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడం పుష్కర్ గార్ల నిర్మాణం తదితర అనేక అంశాలపై చర్చించడానికి పలు శాఖల అధికారులు రావాలని ముందే సమాచారం ఇచ్చారు. కానీ దేవాదాయ శాఖ లోని ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈ సమీక్ష సమావేశానికి రాలేదు. ఇట్టి సమీక్ష సమావేశానికి దేవాదాయ శాఖలోని ఇంజనీరింగ్ విభాగం అధికారులు రాలేదని తెలియడంతో మంత్రి లక్ష్మణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, గోదావరి పుష్కరాలు ముఖ్యంగా దేవాదాయ శాఖ సంబంధించినవి. మీకే ఎక్కువ గా బాధ్యతలు ఉంటాయని మీరే ఈ సమీక్ష సమావేశానికి హాజరు కాకపోతే ఎలా అంటూ పనులు ఎట్లా పూర్వపుతాయని ఎలా ముందుకెళ్తామని తీవ్ర అగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. మరో 10 రోజులలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మళ్లీ 2027 గోదావరి పుష్కరాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నానని పుష్కరాల సంబంధించి ప్రతి శాఖ అధికారులు తప్పనిసరిగా అన్ని వివరాలతో హాజరుకావాలని ఆదేశించినట్లు సమాచారం. గోదావరి పుష్కరాల తో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు, నూతన పథకాలు ఏదైనా ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టడం, సమాచారం రాగానే సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా క్షేత్ర సాయి పరిశీలనతో పాటు పూర్తి ఆధారాలతో పనులు పూర్తి చేయాలని అలా చేయడంతోనే ప్రభుత్వంపై ప్రజలకు గౌరవం పెరగడంతో పాటు అధికారులు చేసే పనులకు గుర్తింపు ఉంటదని ప్రతి అధికారి మేం పెట్టే సమీక్ష సమావేశానికి హాజరు కావడంతో పాటు మేము చెప్పే విషయాలను పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేయాలని కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంతో పాటు పనులపై నిర్లక్ష్యం చేస్తున్నట్లు సమాచారం ఉన్నదని ,అలా చేయడంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడంతో పాటు అధికారుల పనితీరుపై ఎప్పటికప్పుడు సమాచారం ఉంటుందని ఏ అధికారి విధులలో కానీ ప్రభుత్వ పనుల్లో కానీ నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వము చేపట్టే ప్రతి పథకంలో ప్రతి అభివృద్ధి పనుల లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు చేరే విధంగా అధికారులు బాధ్యతతో పనులు చేయాలని ఆదేశించినట్లు సమాచారం.

## ముంచుకొస్తున్న గడువు.. ఇక 30రోజులే.. ఇబ్బడి.. ముబ్బడిగా లొంగుబాట్లు..

**(మొదటి పేజీ తరువాయి..)**

కలిసికట్టుగా ఆపరేషన్ కగార్‌ను శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో అమలు చేయడంతో రెండు సంవత్సరాల కాలంలో 70సంవత్సరాల మావోయిస్టు పార్టీ కార్యకలాపాలను అతలాకుతలం చేయడంతో వందల సంఖ్యలో ఆగ్రనేతలతో సహా పలువురు మావోయిస్టు సభ్యులు ఎన్‌కౌంటర్‌లో మృత్యువాత పడగా, వేలాది మంది ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ముందు లొంగిపోయారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్-2 ప్రారంభించడం 2026మార్చి 31 డెడ్‌లైన్ విధించడంతో అప్పటికే దండకారణ్యాలలో మిగిలివున్న మావోయిస్టులకు సమాచార వ్యవస్థ కనుమరుగైపోవడం అన్న, పానీయాలు అతికష్టం మీద లభిస్తుండడంతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు జనజీవన స్రవంతిలోకి వచ్చే మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తాం.. కేసులు ఎత్తివేస్తాం.. భద్రత కల్పిస్తాం.. పిలుపునివ్వడంతో చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గత మూడు మాసాలుగా మావోయిస్టు ఆగ్రనేతలతో పాటు కిందిస్థాయి నేతలు కుప్పలు, తెప్పలుగా తుపాకులు వీడి ప్రభుత్వాల ముందు లొంగిపోతున్నారు. ఈ దశలో మార్చి 1వ తేది నాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన గడువు ఇక 30రోజులే ఉండడం.. గడియలు ముంచుకస్తుండడం.. దండకారణ్యంలో ఉన్న మావోయిస్టులు జనరాణ్యంలోకి అడుగుపెడుతున్నారు.

అందులో భాగంగానే ఆదివారం రాత్రి తాజాగా తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా తారాలపల్లికి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ ఆగ్రనేత ముప్పిడి సాంబయ్య అలియాస్ వికాస్ మరో 15మంది

మావోయిస్టులతో కలిసి ఆయుధాలతో యుక్తంగా చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని మహాసముంద్ జిల్లాలో బలింగిర్ బర్‌గడ్-మహాసముంద్ (బిబిఎం) డివిజన్‌కు చెందిన కీలక నేతలతో వచ్చి ఆయుధాలతో సహా పోలీసు అధికారుల ముందు లొంగిపోవడం సంచలనం రేపింది. స్పెషల్ జోన్ కమిటీ నాయకుడిగా, ఒరిస్సా మావోయిస్టు పార్టీ కార్యదర్శిగా ముప్పిడి సాంబయ్య విధులు నిర్వర్తిస్తున్నట్లు చత్తీస్‌ఘడ్ పోలీస్ ఉన్నతాధికారులు అధికారికంగా వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ముప్పిడి సాంబయ్యతో పాటు దినేష్ (ప్లాటూన్ సభ్యుడు), కవిత (ప్లాటూన్ సభ్యురాలు), నవిత (ప్లాటూన్ సభ్యురాలు), మంగేష్ (డివిజన్ కమిటీ సభ్యుడు), రింకూ (ఏరియా కమిటీ సభ్యుడు), జుగ్ను (ప్లాటూన్ సభ్యుడు), అస్మిత (ఏరియా కమిటీ సభ్యురాలు), సస్మిత (ఏరియా కమిటీ సభ్యురాలు), సాస్మిత (ఏరియా కమిటీ సభ్యురాలు), రీటా (ఏరియా కమిటీ సభ్యురాలు), నీల (ఏరియా కమిటీ సభ్యురాలు), మీనా (ప్లాటూన్ సభ్యురాలు), బేబి (డివిజన్ కమిటీ సభ్యురాలు) లొంగిపోయిన వారిలో ఉన్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. మార్చి 31గడువు ముంచుకస్తుండడంతో ఉద్యమంలో అనేక ఒత్తిళ్లకు గురవుతున్న మావోయిస్టులు రానున్న 30రోజుల్లో ఇంక ఎంతమంది లొంగిపోతారోనన్న కోణంలో నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పోలీస్ యంత్రాంగం ఎదురుచూస్తుంది. ముప్పిడి సాంబయ్య లొంగుబాటు మావోయిస్టు పార్టీకి తీరని నష్టమని ప్రజాసంఘాలు పేర్కొంటున్నాయి.

## డ్యాన్స్ బేబీ డ్యాన్స్

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్వహించడం,పాల్గొనడంతో పాటు స్థాయి మరచి చిందులు వేయడం "సభ్య సమాజానికి వారిచ్చే సందేశం ఏమిటి..?" అని మేధావులు,ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో వైరల్: ఇటీవలే జరిగిన పదవీ విరమణ సభ వీడియోలు,ఫోటోలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి..ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి."ఇది రిటైర్మెంట్ ఫంక్షనా లేక ఇంకా ఏదైనా షూటింగా?" అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి ఇలాంటి పనులకు పోటు ఇవ్వడం ఆ శాఖ ప్రతిష్టను దిగజార్చేలా ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాస్థాయి అధికారిని వార్త ప్రతినిధి ఫోన్ లో సంప్రదిస్తే అది కేవలం ప్రొఫెషనల్ డ్యాన్సర్స్ చేసిన నృత్యం అని,అందులో తప్పేమి లేదు అన్నట్లు చెప్పుకొచ్చారు...ఉన్నతాధికారులు ఈ విషయంపై స్పందిస్తారా? లేదా అంతర్గత విచారణకు ఆదేశిస్తారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారిందనే చెప్పుకోవచ్చు...

## రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే పేదల ఇళ్ల కూల్చివేత

**రేవంత్ సర్కార్‌ది ప్రజా ప్రభుత్వం కాదు..**

**ప్రజా వ్యతిరేక ప్రభుత్వం**

**విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**

**ఖమ్మం మార్చి 1, ప్రభాతవార్త:**

రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వెలుగుమట్ల ప్రాంతంలో ఆశ్రయం కోల్పోయిన భూదాన బాధితులను ఆయన పరామర్శించారు. న్యాయస్థానం ఆదేశాలను ఖాతరు చేయకుండా తెల్లవారుజామున భారీ బలగాలతో చిన్నారులు, వృద్ధులు అని చూడకుండా పేదలను వీధిన పడేయడం దారుణమని మండిపడ్డారు. బాధితులందరికీ అక్కడే నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు తమ గోడును రామచంద్రరావు ముందు వెళ్లబోసుకున్నారు. గత వారం రోజుల నుంచి ఖమ్మంలో భూదాన యజ్ఞ సంస్థ నిర్వాసితుల ఆక్రందన యావత్తు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలోని భూ కొలత సంఖ్య నూట నలభై ఏడు, నూట నలభై ఎనిమిది, నూట నలభై తొమ్మిది భూముల్లో గత పదిహేను సంవత్సరాలుగా దాదాపు ఆరు వందల పేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పద్దెనిమిది వందల మందికి పైగా నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ పైసా పైసా కూడబెట్టుకుని వంద గజాల చొప్పున స్థలాన్ని ఏర్పాటు చేసుకుని చిన్నపాటి గుడిసెలు నిర్మించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస కనికరం లేకుండా ఆ ఇళ్లను నేలమట్టం చేసిందని రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానం యథాతథ స్థితి కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయలేదని ఆరోపించారు.




## ఏడాదిగా ఎదురుచూపులు!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆ చట్టంలోని లోపాలను సవరించేందుకు ప్రస్తుత ప్రభుత్వం భూ భారతి చట్టంను అమలు చేస్తోంది. అయితే చట్టాలు మారినా గ్రామీణ స్థాయిలో రైతులకు ఇబ్బందులు మాత్రం తగ్గడం లేదు. భూమి కొనుగోలు చేసినా, వారసత్వంగా పట్టా మార్చుకున్నా 15 రోజుల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు పోస్టు ద్వారా ఇంటికే చేరేవి. కానీ ప్రస్తుతం ఆరు నెలలు గడిచినా పాస్ పుస్తకాలు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. పోస్టల్ శాఖలో ఆలస్యం జరుగుతోందా? లేక ప్రభుత్వ స్థాయిలో జాప్యం జరుగుతోందా? అన్న దానిపై స్పష్టత లేక రైతులు అయోమయంలో పడుతున్నారు. రెవెన్యూ అధికారులను అడిగినా సరైన సమాధానం రాకపోవడంతో అసంతృప్తి మరింత పెరుగుతోంది. కోనరావుపేట మండలంలో రైతులకు తీవ్రమైన సమస్యోనరావుపేట మండలంలో ఈ సమస్య మరింత తీవ్రమైంది. గత ఏడాది నుంచి భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న పలువురు రైతులకు ఇప్పటికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందలేదని సమాచారం. తహసీల్దార్ కార్యాలయానికి పలుమార్లు వెళ్లినా స్పష్టమైన సమాధానం రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పాస్ పుస్తకాలు లేక బ్యాంకుల్లో పంట రుణాలు పొందలేకపోతున్నామని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధి కూడా అందడంలేదని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా రైతు భరోసా, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, రైతు బీమా వంటి పథకాలకు అర్హత ఉన్నప్పటికీ అవసరమైన భూ పత్రాలు లేక దరఖాస్తు ప్రక్రియలో ఆటంకాలు ఎదురవుతున్నాయి.

**జులై లో రిజిస్ట్రేషన్.. ఇప్పటికీ పాస్ పుస్తకం రాలె!**

గతేడాది ఆగస్టులో భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నాం. ఇప్పటివరకు పట్టాదారు పాస్ పుస్తకం రాలేదు. పాస్ పుస్తకం ఉంటే యాసంగి పంట కోసం రుణం తీసుకునేవాళ్లం. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు కూడా దరఖాస్తు చేసుకునేవాళ్లం. ఆరు నెలలు దాటినా స్పందన లేదు" అని కోనరావుపేట మండలానికి చెందిన ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఉన్నతాధికారులు స్పందించాలిపట్టాదారు పాస్ పుస్తకాల జారీ ప్రక్రియలో జాప్యంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సకాలంలో రైతులకు పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. భూమి పత్రాలు చేతిలో లేక రైతులు ఇబ్బందులు పడే పరిస్థితిని వెంటనే సరిచేయాలనే డిమాండ్ కోనరావుపేట సహా పలు మండలాల్లో బలంగా వినిపిస్తోంది..

**ఆరు నెలలైనా బుక్ రాలే..**



**పెంతల భూపతిరెడ్డి యువరైతు**

నిమ్మ పెల్లి నేను మా గ్రామంలో సాగు భూమిని కొనుగోలు చేశాను. కోనరావుపేటలో చలానా కట్టి తహసీల్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నా. స్లాట్ బుక్ చేసుకున్న రోజే తహసీల్దార్ రిజిస్ట్రేషన్ చేశా చేశారు. వెంటనే పాస్ బుక్ జిరాక్స్ కాఫీ ఇచ్చారు. ఒరిజనల్ పాస్ బుక్ పోస్టులో ఇంటికి వస్తుందని చెప్పారు. ఏడు నెలలు అయినా.. ఇప్పటి వరకు పట్టా పాస్ బుక్ రాలేదు. పాసుబుక్ వస్తే బ్యాంక్లో లో రుణంతీసుకుందామనుకున్నా. ఇప్పటి వరకు చాలా సార్లు తహసీల్ ఆఫీ స్ కు వెళ్లి అడిగిన. కానీ పోస్టులోనే పాసుబుక్ వస్తదని వారు చెబుతున్నరు.

**త్వరలోపోస్టల్ పాస్ బుక్ వస్తది.. తాసిల్దార్ వరలక్ష్మి**



రైతులు తహసీల్ కార్యాల యంలో భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత పోస్టాఫీస్ ద్వారానే పట్టాపాస్ బుక్ వస్తుంది. రైతులు ఆన్లైన్లో చలాన్ కట్టినప్పుడు పాస్ బుక్ కోసం పోస్టల్ చార్జీలు వర్తిస్తాయి. కార్యాల యంలో రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత ప్రొసి డింగ్ కాఫీతోపాటు డాక్యుమెంట్ ఇస్తున్నాం. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ప్రక్రియ వెనువెంటనే పూర్తి చేసి ఆన్లైన్లో వివరా లను నమోదు చేస్తున్నాం. పాస్బుక్ లేకపో యిన బ్యాంకర్లు ఆన్లైన్ వివరాలను పరిశీ లించి బ్యాంకర్లు పంట రుణాలు ఇవ్వవచ్చు. త్వరలోనే పోస్టులో వస్తాయి

# అడవి బాట నుంచి అన్న ఒడికి..

### 45 ఏళ్ల తర్వాత పెద్దపల్లిలో అభయ్ భావోద్వేగ కలయిక

### రూ.2 కోట్ల రివార్డు ఉన్న మావోయిస్టు నేత..

### ఎస్పీ ప్రొటెక్షన్‌తో స్వగ్రామ ప్రవేశం

### తపంచా నుంచి ఏకే-47 వరకు..

### ఇక శాంతి మార్గంలో అభయ్ కొత్త అడుగు

### కిషన్ జీ తమ్ముడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు అభయ్..

### కుటుంబంతో కన్నీటి కలయిక

### ఆపరేషన్ కగార్ తర్వాత కీలక మలుపు..

### జనజీవన స్రవంతిలో కలిసిన అభయ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: నాలుగున్నర దశాబ్దాల పాటు సాయుధ పోరాట మార్గంలో అలుపెరగని ప్రయాణం చేసిన మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్, ఎట్టకేలకు తన సొంత గూటికి చేరుకున్నారు. ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో 60 మంది సాయుధ నక్సల్స్‌తో జనజీవన స్రవంతిలో కలిసిన ఆయన, లొంగిపోయిన తర్వాత మొదటిసారిగా తన స్వగ్రామమైన పెద్దపల్లికి చేరుకున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్పీ ప్రత్యేక ప్రొటెక్షన్‌లో మహారాష్ట్ర పోలీసుల కట్టుదిట్టమైన భద్రత నడుమ ఆయన తన అన్న మల్లోజుల ఆంజనేయులను కలుసుకునేందుకు పెద్దపల్లిలోని భరత్ నగర్ నివాసానికి రావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పెద్దపల్లి కో ఆపరేటివ్ బ్యాంక్‌లో పని చేసి రిటైర్ అయిన మల్లోజుల ఆంజనేయులు ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్నారు. దాదాపు 45 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తన అన్నను, కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను కలుసుకున్న వేణుగోపాల్ భావోద్వేగానికి లోనయ్యారు. ఇన్నాళ్లూ అడవి బాటలో గడిపిన ఆయన, ఇప్పుడు జనజీవనంలోకి వచ్చి తన వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు.

### రాడికల్ స్టూడెంట్ నుండి పొలిట్ బ్యూరో వరకు...

మల్లోజుల వేణుగోపాల్ విప్లవ ప్రస్థానం విద్యార్థి దశలోనే మొదలైంది. నిజాం విముక్తి పోరాటంలో తన తండ్రి కేశోరాం సిమెంట్ కర్మాగారం కార్మికుడిగా ఉంటూనే పోరాటాల్లో కీలక పాత్ర పోషించగా, ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న తనయుడు సమసమాజ స్థాపన కోసం సాయుధ మార్గం ఎంచుకున్నాడు. పీపుల్స్ వార్ ఆవిర్భావానికి ముందు రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆరఎస్‌యు) ఆర్గనైజర్‌గా ఏమ్, వి పేరుతో ప్రస్థానాన్ని ప్రారంభించారు. నడుముకు తపంచా తగిలించుకుని, సైకిల్‌పై ప్రయాణిస్తూ విద్యార్థులకు సిద్ధాంత బోధన చేసేవారు. పొరెడ్డి వెంకన్న దళంలో



సభ్యునిగా అడవి బాట పట్టిన ఆయన, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరోంచ తాలూకాలో పార్టీ బాధ్యతలు చేపట్టారు. తన క్రమశిక్షణతో పార్టీలో కేంద్ర కమిటీ సభ్యునిగా, ఆపై పొలిట్ బ్యూరో సభ్యునిగా ఎదిగారు. భూపతి, సోనుదాదా, అభయ్ వంటి పేర్లతో దశాబ్దాల పాటు క్రియాశీలకంగా వ్యవహరించారు. మొదట్లో తపంచా వాడిన ఆయన, కాలక్రమేణా ఏకే47 పట్టారు.

### ఒకే ఇంట ఇద్దరు విప్లవకారులు

పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధునమ్మ దంపతుల ముగ్గురు కుమారుల్లో వేణుగోపాల్ చిన్నవాడు. తండ్రి కేశోరాం సిమెంట్ కర్మాగారంలో పని చేశాడు. ప్రస్తుతం అతని తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయారు. మల్లోజుల కోటేశ్వర్ రావు (కిషన్ జీ), వేణుగోపాల్ రెండో అన్న అయిన కిషన్ జీ, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఉంటూ 2011లో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అమరుడయ్యారు. కిషన్ జీ భార్య కల్పన కూడా ఇటీవల అనారోగ్య కారణాలతో తెలంగాణ డీజీపీ ముందు లొంగిపోయారు. వేణుగోపాల్ భార్య తారా (అహేరీ తాలూకాకు చెందిన వారు) కూడా ఈ ఏడాది జనవరిలో మహారాష్ట్ర ప్రభుత్వం ముందు లొంగిపోయారు.

### మలుపు తిప్పిన ఆపరేషన్ కగార్

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ వల్ల దండకారణ్యంలో మావోయిస్టుల కార్యకలాపాలు స్తంభించాయి. కేంద్ర కమిటీ కార్యదర్శి నంబళ్ల కేశవరావు (బసవరాజ్) ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీలో తీవ్ర చర్చలు జరిగాయి. ఆయుధాలను వదిలేసి ప్రజలతో మమేకం కావడం మంచిదన్న అభయ్ నిర్ణయాన్ని తెలంగాణ కమిటీ తప్పుపట్టినప్పటికీ, బస్తర్ నార్త్ డివిజన్, గడ్చిరోలి డివిజన్ కమిటీలు ఆయనను సమర్థించాయి. చివరకు 22 పేజీల లేఖలో తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, అభయ్ తన సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిశారు. కాగా, ఆయనపై రూ.2కోట్ల రివార్డు ఉంది. శాంతియుత మార్గంలో తన కుటుంబం మధ్యకు చేరిన ఈ మాజీ విప్లవ యోధుడిని చూసేందుకు స్థానికులు ఆసక్తి కనబరిచారు. అనంతరం మల్లోజుల వేణుగోపాలరావు తిరిగి మహారాష్ట్ర పోలీసులతో వెళ్లిపోయారు.

## మినహాయింపు ఇవ్వాలని తహసీల్దార్ కు వినతి

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి కేంద్రంలో బీయల్‌ఓలు గా పనిచేస్తున్న అంగన్వాడి



టీచర్లు శనివారం రోజు మండల రెవెన్యూ అధికారి తహసీల్దార్ కు తమ యొక్క సమస్యలను గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారి యొక్క పని ఒత్తిడి కారణంగా వారు బీఎల్‌ఓ విధులు నిర్వర్తించబోమని, వివిధ రకాల ఆప్ లో ఫోన్లలో ఉండడం వలన ఫోన్లు సరిగా పనిచేయడం లేదని, పిల్లలకు సరిగా ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించ లేకపోతున్నామని, అదనపు పనుల కారణం గా రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్న అంగన్వాడి టీచర్లు వివిధ రకాల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని, కొంతమంది టీచర్లకు ఆయాలు లేని కారణంగా వారు బీఎల్‌ఓ డ్యూటీ చేయలేకపోతున్నారని అందులో అలసత్వం ప్రదర్శించినప్పుడు వివిధ రకాల మెమోలు తీసుకోవాల్సి వస్తుందని ఈ అదనపు బాధ్యత అయినటువంటి బీఎల్‌ఓ డ్యూటీని తమకు తప్పించి మినహాయింపు ఇవ్వాలని మనవి చేస్తున్నట్లు వినతిపత్రం లో పేర్కొన్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో విజయ, తిరుమల, ధనలక్ష్మి, పద్మ, శారద, ఇందిరా సంపూర్ణ, ఇంకా మండలంలోని అందరు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**చిగురుమామిడి, ప్రభాతవార్త :**



చిగురుమామిడి మండలము ఇందుర్తి గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా చెల్పూరి విష్ణమాచారి ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు నిర్వాహకులు తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి గా పోతారవేణి కుమార్, ఉపాధ్యక్షులు అందె సారయ్య, సలహా దారులుగా కాంతాల శ్రీనివాస్ రెడ్డి ,డైరెక్టర్లుగా కూన రాజు,బురికి సంతోష్, అప్పల సంపత్, చింతపూల కిరణ్, ముక్కెర అనిల్,పోతారవేణి శ్రీనివాస్,కూన రామస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీని సర్పంచ్ చింతపూల నరేందర్, ఉప సర్పంచ్, పాలక వర్గం సభ్యులు సన్మానం చేసి అభినందించారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో త్రయోదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త** పట్టణంలోని చింతకుంట వాడలో గల త్రయోదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ గోమాత పూజ నిర్వహించారు, సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని సూర్యునికి అంకితమైన పవిత్రమైన రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఫౌండర్, ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్,సహాయ కోశాధికారి గోపిస్వాతి ,సహాయ కార్యదర్శి భారతాల రాజ సాగర్, పెద్ది శ్రీనివాస్, వేముల రాజేష్,చెన్నూరి శ్రీధర్,ఎలిమిళ్ల సత్యనారాయణ,భీంరావ్, నరేష్, రాజు,అర్చకులు శ్రీహరి పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## వ్యక్తి మృతి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండలంలోని జగ్గయ్య పల్లి గ్రామానికి చెందిన రెడ్డి మధుసూదన్ రెడ్డి గడ్డి మందు వించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి మధుసూదన్ రెడ్డి నూతన గృహం కోసం కొంత అప్పు చేసి నిర్మించాడు అనంతరం నూతన ట్రాక్టర్ కొనుగోలు చేస్తానని అనడంతో మృతుడి తండ్రి రెడ్డి రామ్‌రెడ్డి కుమారుని ఇదివరకే గృహానికి అప్పుచేసి నిర్మించావు నూతన ట్రాక్టర్ కు మరింత అప్పు చేయడం మంచిది కాదని కుమారున్ని మందలించాడు తండ్రి మందలింపు జీర్ణించుకోలేక మృతుడు ఇంటిలో ఉన్న గడ్డి మందు సేవించాడు అది గమనించిన భార్య పావని తండ్రి రాంరెడ్డి వాహనంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వైద్యులు కరీంనగర్ కు పంపించారు ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపారు

## మద్యం మత్తులో కాలువలోకి దూకిన వ్యక్తి

### నరసింగాపూర్ వద్ద లభ్యమైన మృతదేహం

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

మద్యం వ్యసనానికి బానిసైన ఓ వ్యక్తి కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగిత్యాల జిల్లాలో విషాదాన్ని నింపింది.వివరాలు ఇలా ఉన్నాయి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మచ్చ బొల్లారం గ్రామానికి చెందిన పన్నీరు వెంకటరావు 50,ఇతడు గత మూడు సంవత్సరాలుగా మెట్‌పల్లి పట్టణంలో నివాసముంటూ మేస్త్రి పనులు చేసుకుంటున్నాడు.చాలాకాలంగా మద్యానికి బానిసైన వెంకటరావు,ఈ నెల 24వ తేదీ మంగళవారం సాయంత్రం సమయంలో తీవ్ర మద్యం మత్తులో మెట్‌పల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ కాలువ బ్రిడ్జి పైనుండి నీటిలోకి దూకాడు.స్థానికులు గమనించి వెతికినప్పటికీ ఆ సమయంలో ఫలితం దక్కలేదు.గత కొద్దిరోజులుగా కాలువలో గాలిస్తుండగా, ఆదివారం ఉదయం సమయంలో నరసింగాపూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువ గేట్ల వద్ద మృతదేహం నీటిపై తేలింది.స్థానికులు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు.మద్యం మత్తులోనే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య తన్నీరు పద్మ పోలీసులకు ఫిర్యాదు తో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## లక్ష్మీపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి





**కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండలం లక్ష్మీపురం గ్రామం వద్ద హుజురాబాద్‌పరకాల ప్రధాన రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువ కులు మృతి చెందారు. ఆదివారం సాయంత్రం శనిగరం గ్రామానికి చెందిన వట్టముల నాగరాజు, బండ వినయ్ ఇద్దరూ బైక్‌పై శనిగరం నుండి కమలాపూర్‌కు వస్తుండగా అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ నవీన్ తెలిపారు. ఈ ఘటనతో శనిగరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మానకొండూర్ సిఐ సంజీవ్ బదిలీ

### నూతన సిఐగా శ్రీలత



**మానకొండూర్: ప్రభాతవార్త:** మానకొండూర్ సిఐ సంజీవ్ బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో సిఐగా పని చేస్తున్న శ్రీలతను మానకొండూర్ సిఐగా బదిలీ పై రానున్నారు.బదిలీపై వెళుతున్న సంజీవ్ కు ఆదివారం పోలీస్ స్టేషన్ లో సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.ఎస్ఐ రేణికుంట సాయికృష్ణ, ఏఎస్ఐ ఎండి ఖాజా జమాలొద్దీన్,పోలీస్ సిబ్బంది సిఐకి శాలువ,పూల మాల వేసి పూలు చల్లుతూ వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్మేర ఘటనపై న్యాయం కోరుతూ భీమారంలో ఆందోళన

**రెండు నెలల పసిపాప మృతికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

భీమారం, ప్రభాతవార్త:

నాగర్ కర్నూల్ జిల్లా కమ్మేరలో రెండు నెలల పసిపాప మృతి ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ భీమారం మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. నాగర్ కర్నూల్ జిల్లా కమ్మేరలో చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో న్యాయం చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ,జేఏసీ, రజక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, నిరపరాధ శిశువు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని, ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు నెలల పసిపాపకు న్యాయం జరిగేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మానాల కిషన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు దువ్వాక శివ మహారాజ్, గుగ్గిళ్ళ రవి గౌడ్, జేఏసీ మండల ఇన్‌చార్జి కోటేశ్, బాబు, ఏనుగంటి హరీష్, నంచరి, ప్రశాంత్ రాజేందర్, వెంకటేష్, లక్ష్మణ్, గణేష్, అర్జున్, శేఖర్, అశోక్, రఘు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.






## శివాలయ నిర్మాణానికి రూ.51వేల 116 విరాళం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి, జ్ఞాన సరస్వతి దేవాలయ ఆవరణలో రూ.3 కోట్ల వ్యయంతో త్వరలో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయానికి పిల్లర్ స్థంభం నిమిత్తం పట్టణానికి అంకం శ్రావణ్ కుమార్‌జ్యోతి దంపతులు రూ. 51వేల 116లు అందజేశారు. శివాలయ నిర్మాణంలో తమవంతు సహకారం అందించి పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని కోరుతున్నట్లు ఆలయ అధ్యక్షుడు తెలిపారు. అనంతరం దంపతులను స్వామివారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతోనే అధిక దిగుబడిమాజీ సైనికుల అవగాహన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రసాయనాల విపరీత వినియోగం వల్ల భూమి సారాన్ని కోల్పోతోందని, భవిష్యత్తు తరాలకు సాగుయోగ్యమైన భూమిని అందించాలంటే సేంద్రియ వ్యవసాయమే మార్గమని భారత మాజీ సైనికులు అభిప్రాయపడ్డారు. ఆదివారం రాఘవాపూర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో రిటైర్డ్ ఆర్మీ అధికారి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ మేకల రోజారాణివిజయ్ కుమార్ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీవెంకటేశ్వర కోఆపరేటివ్ సొసైటీ పవన్ అండ్ ఆగ్రో ప్రాసెసింగ్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ శివాజీలాల్ డోలే, డైరెక్టర్లు ఎల్లప్ప, పున్నప్ప మాట్లాడుతూ.. మహారాష్ట్ర, కర్ణాటక రైతులు సేంద్రియ పద్ధతుల్లో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని, మన రైతులు కూడా ఆ దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కల్తీలేని పోషకాలతో కూడిన పంటలను పండించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకుడు విజయ్ తెలిపారు. రైతుల పిల్లలకు వ్యవసాయ మెలుకువలు నేర్పించి సేంద్రియ విధానంపై పట్టు సాధించేలా చేస్తామని, జిల్లా రైతులందరూ తమ సంస్థలో సభ్యత్వం పొందాలని కోరారు. ఈ సదస్సులో రిటైర్డ్ ఆర్మీ సభ్యులు మంథని రమేష్, వెలిశెట్టి సంతోష్ కుమార్, అప్పన్నపేట సర్పంచ్ ఆరె సంతు, దేవునిపల్లి సర్పంచ్ బొక్కల సంతుతో పాటు పలు గ్రామాల సర్పంచులు, రైతులు, మాజీ సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ మల్లన్నకు సెయింట్ పాల్స్ చర్చి నిర్వాహకుల ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన నూగిళ్ళ మల్లన్నను పట్టణంలోని మొగల్‌పురా కాలనీలో గల సెయింట్ పాల్స్ చర్చి నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. చర్చికి విచ్చేసిన ఆయనకు పూలబొకే అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లన్న మాట్లాడుతూ.. క్రిస్టియన్ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే విజ్జన్న సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ధీమాను వ్యక్తం చేశారు. 30వ వార్డు కౌన్సిలర్ సాజదాబానుతో పాటు చర్చి ప్రతినిధులు, అధిక సంఖ్యలో క్రిస్టియన్ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.



## లక్ష్మీపూర్ లో...కంబోజు కుంట శిఖం కబ్జా...?

**తుమ్మ చెట్లు నరికి తరలించే యత్నం**

**రెండు ఎకరాల పాటు చెట్లను తొలగించి, చదును చేపట్టారు**

**కబ్జకు గురైన భూమి పై సర్వే చేపించండి.**

మానకొండూర్: ప్రభాతవార్త:



మండలంలోని లక్షి ్మపూర్ గ్రామంలోని కంబోజు కుంట శిఖం కబ్జా చేసి , కట్టపై ఉన్న చెట్లను గ్రామానికి చెందిన ఓవ్యక్తి నరికివేసి తరలించేందుకు యత్నించగా గ్రామస్తుల సమాచారం మేరకు వెల్ది జిపిఓ స్వాతి అక్కడికి చేరుకుని కలప ట్రాక్టర్ ను పట్టుకున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్షి ్మపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి గ్రామంలోని కంభోజు కుంట 673 సర్వే నెంబర్ పక్కనే భూమి ఉంది.సుమారు 2 ఎకరాల కుంట శిఖాన్ని కబ్జా చేసి చదును చేశాడు.కుంట పక్కన కట్టకు ఉన్న తుమ్మ చెట్లను నరికి కలపను తరలించేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు అధికారులకు,గ్రామ సర్పంచ్ కు సమాచారం అందించారు.గ్రామ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ,జిపిఓ స్వాతి కంభోజు కుంటకు చేరుకుని కలప ట్రాక్టర్ ను అడ్డుకున్నారు.కుంట శిఖం కబ్జా చేసి చెట్లను నరికిన వ్యక్తిని సర్పంచ్,జిపిఓ ప్రశ్నించగా ఇది నా పట్టా భూమి అని ఇటీవలే మా తమ్ముడు పేరు మీద పొట్ట అయిందని,నేను శిఖం భూమి కబ్జా చేయలేదని,నా పట్టా భూమిలోని చెట్లను నరికి ట్రాక్టర్లో తరలిస్తున్నట్లు సమాధానం ఇచ్చినట్లు తెలిసింది.చెట్లు నరికిన వ్యక్తి కొద్దిసేపు సర్పంచ్ తో వాగ్వివాదానికి దిగినట్లు సమాచారం.శిఖం భూమి కబ్జా,చెట్ల నరికివేసిన విషయమై జిపిఓను వివరణ కోరగా చెట్లు నరికిన విషయం వాస్తవమేనన్నారు.చదును చేసిన భూమి,చెట్లు నరికిన భూమి పట్టా భూమా,లేక కుంట శిఖమా అనేది తేలాల్సి ఉందన్నారు.కలప ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు తెలిపారు. భూమిని సర్వే చేయిస్తామని జరిగిన విషయంపై మండల తాహసిల్దార్ కు సమాచారం అందించమని నేడు ఆదివారం కావడంతో సోమవారం సర్వే చేయిస్తామని ఆర్ఐ అశోక్ ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. రెవెన్యూ అధికారుల అండదండలతోనే అక్రమ కలప రవాణా చేసే దుండగులు మండలంలో చెలరేగిపోతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలో అనుమతి లేకుండా కలప రవాణా చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల రెవెన్యూ అధికారులకు పలుమార్లు కుంట శిఖం భూములను సర్వే చేయించాలని ఎడ్ల సత్యనారాయణ పలుమార్లు రెవెన్యూ అధికారులకు తెలిపినప్పటికీ స్పందించడం లేదన్నారు.



## 25 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

భీమారం ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్, జీర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త రేకుర్తి కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో 25 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించినట్లు జీర్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజల కోసం నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే సంస్థ ద్వారా కృషి చేస్తున్నామని అన్నారు. 25 మందికి ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహించి సురక్షి తంగా వారి ఇంటి దగ్గర దింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసునూరు సర్పంచ్ దాసరి గణేష్, గోవిందారం మాజీ సర్పంచ్, తోకల నరసయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు , నీరెడ్డి మల్లేశం, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పేట నరహరి, వెంకటేష్, రాజ్ పసునూరు ఉపసర్పంచ్, ప్రభాకర్, సురేష్ రావు, రావు శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ మల్లన్న స్వామి బోనాలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం జాతర సందర్భంగా బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఒగ్గు కళాకారులు శ్రీ శ్రీశైలం మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. శివశక్తుల పూనకాల మధ్య భక్తులు పెద్ద ఎత్తున బోనాలను నెత్తిన పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ లతో పాటు పలువులు ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ నిర్వాహకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసమే

మాట నిలబెట్టుకున్న నూనేటి కృష్ణ

5వ వార్డులో కొత్త బోర్ మోటారు ఏర్పాటు

ముత్తారం, ప్రభాతవార్త:



రాజకీయాల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలోనే అసలైన విలువ ఉంటుందని ముత్తారం గ్రామ కాంటెస్ట్ సర్పంచ్ అభ్యర్థి నూనేటి కృష్ణ చాటిచెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా, ప్రచార సమయంలో ఐదవ వార్డు ప్రజలకు ఇచ్చిన హామీని ఆయన నెరవేర్చారు. వేసవి కాలం దృష్ట్యా వార్డులో తలెత్తిన తాగునీటి ఎద్దడిని గుర్తించి, తన సొంత నిధులతో కొత్త బోర్ మోటార్‌ను కొనుగోలు చేసి అమర్చించారు. సాధారణంగా ఎన్నికలు ముగిశాక అభ్యర్థులు హామీలను విస్మరిస్తారని, కానీ నూనేటి కృష్ణ మాత్రం వేసవి కష్టాలను ముందే ఊహించి, వార్డు ప్రజలకు నీటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం విశేషం. ఈ అద్భుతమైన చొరవను చూసి వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆరో వార్డు సభ్యురాలు మల్యాల లక్ష్మీ ్మ దేవేందర్, ఏడవ వార్డు సభ్యుడు కుక్కల చంద్రమౌళి ఆధ్వర్యంలో వార్డు వాసులు పెయ్యల శంకర్, బాలసాని రాజు, గుడికందుల రాకేష్, గుడికందుల రమేష్ తదితరులు కలిసి నూనేటి కృష్ణను ఘనంగా సన్మానించారు. ప్రజలకు సేవ చేయాలనే తపన ఉంటే పదవితో పనిలేదని, నిరంతరం ముత్తారం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా కృష్ణ స్పష్టం చేశారు.

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మండలంలోని బిట్టుపల్లి గ్రామంలో దోమల వ్యాప్తి అధికమవుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ తెలిపారు.ఆదివారం గ్రామంలోని అన్ని వార్డుల్లో ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇళ్ల పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టుతమని డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామ ప్రజలు కూడా తమ ఇళ్ల ముందు నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సర్పంచ్ సూచించారు. ప్రజల ఆరోగ్యం గ్రామ పంచాయతీకి ప్రథమ ప్రాధాన్యమని, అవసరమైతే మరిన్ని చర్యలు చేపడతామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 28వ వార్డు కౌన్సిలర్‌కు ఆర్యవైశ్యుల ఘన సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపాలిటీలోని 28వ వార్డు కౌన్సిలర్‌గా ప్రతాప హిమబిందు రామకృష్ణ గెలుపొందడంతో ఆ వార్డులోని ఆర్యవైశ్యులు ఆదివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 28వ వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది కిషన్, మురంశెట్టి సంతోష్, దువ్వ శ్రీను, కుటుంబ సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు నాగుల మల్లేశం తదితరులున్నారు.

# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో అంబరాన్నంటిన ఫీచర్స్ - 2026" వీడ్కోలు సభ

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో 10వ తరగతి విద్యార్థుల కోసం 9 వ తరగతి విద్యార్థులు ఫీచర్స్ – 2026 పేరిట వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్ విజయాలకు ఆశీర్వాదాలు అందిస్తూ ఈ కార్యక్రమం భావోద్వేగభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు వోద్నాల రాజశేఖర్ గారు, మండల విద్యాధికారి చంద్రకళ గారు, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి గారు, కార్యదర్శి శశి గారు, ట్రస్మ అధ్యక్షులు మరియు సూర్య స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రావు గారు, గ్యాన్ స్కూల్ డైరెక్టర్ జె. హరి చరణ్ రావు గారు, ప్రభుత్వ ఉపాధ్యాయులు సరోజన గారు, పద్మ గారు, ప్రశాంతి గారు, పి. లక్ష్మి ్మ గారు హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు.

# 2వ వార్డు కౌన్సిలర్‌కు గౌడ, రజక సంఘాల సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపాలిటీలో విలీనమైన శాత్రాజుపల్లి గ్రామం 2వ వార్డు నూతన కౌన్సిలర్‌గా ఎన్నికైన ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డిని గౌడ, రజక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన వార్డు కౌన్సిలర్‌కు వారు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వార్డు అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తూ, ఆదర్శ వార్డుగా నిలుపుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులున్నారు.

# ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు




**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉమాశంకర్ గార్డెన్స్ ఆదివారం పద్మశాలి కిట్టి పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సందడిగా జరిగాయి మహిళలు ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో భీమనాతిని ఉమారాణి, సింగం పద్మ, బాలె శోభారాణి, అనుమల్ల పద్మావతి, వీరబత్తిని రాధాలక్ష్మి ్మ, వీరబత్తిని అనిత, తవుటు శ్రీదేవి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఆర్టిఏ మెంబర్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్‌ను మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆదివారం పరామర్శించారు.ఇటీవల హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్, సోమాజిగూడలో కమటాల శ్రీనివాస్ మోకాలు మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం ఆయన తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా, అడువాల జ్యోతి లక్ష్మణ్ వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు. ఈ పరామర్శలో మాజీ కౌన్సిలర్!!వీరబత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త, రవితేజ మోటార్స్ హీరో షోరూం వ్యాపారి ములక గంగాధర్ మృతి పట్ల జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఆదివారం రోజున గంగాధర్ నివాసానికి వెళ్లి అడువాల జ్యోతి లక్ష్మణ్,వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు జగిత్యాల వ్యాపార రంగంలో క్రమశిక్షణ గల వ్యాపారిగా గంగాధర్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారని, ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.వారి వెంట మాజీ కౌన్సిలర్ వీరబత్తిని శ్రీనివాస్,ముఖ్య నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఓదెల మల్లన్న దేవాలయంలో టెండర్లు

ఓదెల, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో 28 ఫిబ్రవరి 2026 శనివారం నిర్వహించిన వివిధ రకాల దుకాణాలకు బహిరంగ టెండర్లను జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య ఆలయ ఈవో బి సదయ్య పర్యవేక్షణలో టెండర్ దార్ల ప్రజల సమక్షంలో బహిరంగ వేలంలు నిర్వహించినారు1)కిరాణం అలాగే పూజ సామాగ్రి అమ్ముకొనుటకు 11 లక్షల65 వేల రూపాయలు స్పెడం రాయమల్లు2) పేలాలు పుట్నాలు 55000 గంగిశెట్టి శ్రీనివాస్ 3) కూల్ డ్రింక్స్ 3 లక్షల5000 మాటేటి సందీప్ 4)కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకునే హక్కు 1 లక్ష93100 నేదురి రాజు 5) పూలు, పూలదండలు అమ్ముకొని హక్కు 5లక్షల 25000 కొండపాక రాయలింగు 6) హోటల్ నడుపుకొ హక్కు 1లక్ష5000 మాటేటి సందీప్.7)స్వీట్ హౌస్ నడుపుకొను హక్కు 2 లక్షల50000 గంగిశెట్టి శ్రీనివాస్.8)మానియార్ సామాగ్రి అమ్ముకొను హక్కు1 లక్ష80000 నారెడ్ల కుమార్ 9)గాజులు అమ్ముకొను హక్కు 1 లక్ష10000 పచ్చిమట్ల సునీల్ 10) దేవుని ఫోటోలు అమ్ముకొను హక్కు 40000 చింతం కుమారస్వామి 11)వంట పాత్రలు అమ్ముకొను హక్కు 40000 చింతం కుమారస్వామి అమ్ముకొనుటకు హక్కు పొందారు ఈ సందర్భంగా ఆలయ ఈవో సదయ్య మాట్లాడుతూ మొత్తం 16 ఈటి కి టెండర్లు నిర్వహించగా అందులో 11 వాటి లో టెండర్లలో పాల్గొన్నారు మిగతా టెండర్లు 9 మార్చ్ 2026 లో నిర్వహిస్తామని ఆలయ ఈవో తెలిపారు ఈ కార్యక్రమంలో నాంసానిపల్లి సర్పంచ్ గంగిశెట్టి ప్రభాకర్ ఆలయ కమిటీ డైరెక్టర్ తీర్థాల రాజారాం, కట్కూరి సమ్మిరెడ్డి, కోదాటి మనోహర్ రావు, జంగా కొమురయ్య తాళ్లపల్లి శ్రీనివాస్ కొండ శ్రీనివాస్ గౌడ్ ఉప్పుల శ్రావణ్ కుమార్ ఈరవేణి రవికుమార్ గంట రమేష్ ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు నాణ్యమైన శిక్షణ తోడైతే లక్ష్యాన్ని చేరుకోవడం సులభం

మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య

పెద్దపల్లిలో ఆర్.ఈ.ఎస్.ఈ.టి శిక్షణ కేంద్రం ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ తోడైతే లక్ష్యాన్ని చేరుకోవడం సులభమవుతుందని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో రాజయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ఎగ్జామినేషన్ ట్రైనింగ్ (ఆర్.ఈ.ఎస్.ఈ.టి) కేంద్రాన్ని బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉషతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ.. ఫిట్ అండ్ ఫ్యూచర్ ద్వారా ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలను ఏకం చేసి, విద్యార్థులు ఉపాధి రంగాల్లో రాణించేలా ఆర్.ఈ.ఎస్.ఈ.టి మార్గనిర్దేశం చేయడం అభినందనీయమన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. డైరెక్టర్ వొల్లె ప్రీతి ఉదయ్ మాట్లాడుతూ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, దాతలు సహకరిస్తే ఉచిత శిక్షణకు సిద్ధమని తెలిపారు. అంతకుముందు జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మొలుగూరి కమల్, ఫణీంద్రభూపతి, అనూష, ఎక్సైజ్ ఎస్.ఐ చిరంజీవి, ఆరప్సీఎల్ హెచ్.ఆర్ సోమనాథ్, పెటా అధ్యక్షుడు వేల్పుల సురేందర్, ఫిట్ అండ్ ఫ్యూచర్ అధ్యక్షుడు మచ్చా రాహుల్, ఉపాధ్యక్షుడు కల్వల చరణ్, రక్షణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సుజిత, ది లైబ్రరీ కంపెనీ అధినేత శరత్ చంద్ర, డేటా సైన్స్ పూర్వవిద్యార్థి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ సభ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోర పెల్లి గ్రామంలో ఆదివారం రోజున అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పాటు కొనసాగిన సామాజిక ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరులను ఘనంగా స్మరించుకొని వారి ఆశయమైన ఎస్సీ వర్గీకరణను సాధించుకొని నేడు ఫలితాలను జాతి పొందుతున్న ఈ సందర్భంలో మాదిగ అమరుల త్యాగాలను ఎలుగెత్తి చాటి చెప్పి.వారి జ్ఞాపకాలను మనసునిండా స్మరించుకోవాలని వారు కోరారు.

# హుజురాబాద్‌లో.. కాంగ్రెస్ పార్టీ మరింత బలపడింది..

**ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్‌కు వివరించిన.. దొంత రమేష్**



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల నాటి పరిస్థితులు ఇప్పుడు లేవని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసం పెరిగిందని దీనితో హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో కాంగ్రెస్ పార్టీపై, ప్రభుత్వంపై మరింత నమ్మకం పెరిగి పార్టీ బలపడిందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల్లోనే ఉండడం వల్ల పార్టీ తిరుగులేని శక్తిగా మారిందని ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్‌కు ఆదివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, టిపిసిసి ఎస్సి సెల్ మాజీ జాయింట్ కన్వీనర్, తిరుమల తిరుపతి మాజీ సందానకర్త దొంత రమేష్ విశ్వనాథన్‌కు వివరించారు. ప్రజాభవన్‌లో దొంత రమేష్ ఏఐసిసి కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసి హుజురాబాద్ నియోజకవర్గ స్థితిగతులను ఆయన వివరించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికలు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిన తీరును ఒడితల ప్రణవ్ బాబు నాయకత్వ పటిమను రమేష్ ఢిల్లీనేతకు వివరించారు. ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్ పెరుమల్ పిలుపుమేరకు దొంత రమేష్ హైద్రాబాద్‌లోని ప్రజాభవన్‌లో కలిసి విశ్వనాథన్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం హుజురాబాద్ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై విశ్వ నాథన్ పెరుమల్ గుర్తుచేయగా, మునుపెన్నడులేని విధంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి మరింత బలంగా మారిందని, రేపు రానున్న ప్రాదేశిక ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మరోమారు జెండా ఎగురవేస్తుందని దొంత రమేష్, విశ్వనాథన్‌కు వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా కష్టపడి పనిచేసి అన్ని స్థానాలు గెలిపించుకుంటామని కరీంనగర్ జిల్లా పరిషత్ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దొంత రమేష్ ఢిల్లీనేత విశ్వనాథన్‌కు అభయం ఇచ్చారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ జావిద్‌ను.. ఘనంగా సన్మానించిన జమ్మికుంట ఆటోడ్రైవర్లు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో 19వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మొట్టమొదటి సారిగా మైనార్టీ నేత మున్సిపాటికి ఎన్నికావడం మైనార్టీ వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతుంది. మున్సిపల్ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన ముంతాజ్ అలీ (జావిద్)కు మొదటిసారిగా మున్సిపాలిటీ పాలకవర్గంలో వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. అన్ని వర్గాల ప్రజలతో సోదరభావంతో మసలుకునే జావిద్‌కు యువజన సంఘాలతో, పలు కార్మిక సంఘాలతో సత్సాం బందాలు ఉన్నాయి. ఆదివారం కొత్తపల్లి 19వ వార్డు మడిపల్లి చౌరస్తాలో అనేక మంది ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు జావిద్‌ను పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జావిద్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధికి సమిష్టిగా అందరం కృషి చేస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ఫ్రీబస్సు పథకం అమలు చేయడం వల్ల ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితి ధీనంగా మారిపోయిందన్నారు. పేదరికంలో ఉండే ఆటో డ్రైవర్లు రెక్కాడితే కానీ.. డొక్కాడని కుటుంబాలు ఉన్నాయని, ప్రభుత్వం ఇప్పటికైన ముందుకు వచ్చి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని వైస్ చైర్మన్ జావిద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. అర్హులైన పేద ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు కల్పించాలని ఆయన కోరారు. నిరుపేదలైన ఆటో డ్రైవర్లకు తమవంతుగా సహాయసహకారాలు ఎల్లవేళలా అందజేస్తామని జావిద్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కె శ్రీనాథ్, కోశాదికారి కుమార్, మాజీ అధ్యక్షులు యండి హబీబ్ పాషా, రామారావు, మల్లేష్, సురేష్, రాజేందర్‌లతో పాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగం... వర్గీకరణకే అంకితం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



ఎస్సీ వర్గీకరణ కోసం పద్మశ్రీ మందకృష్ణ నాయకత్వంలో జరిగిన పోరాటంలో మృతి చెందిన వారికి ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం మృతి చెందిన వారి పోరాట పటిమ ఎనలేనిదని, వారిని మాదిగలు మర్చిపోరన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు వర్ధినేని రవీందర్ రావు, బొరగాల మొగిలి, మహ్మద్ ఖాలీక్ హుస్సేన్, బండ వెన్నెల, ప్రవీణ్, ఎంఈఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ తడికమళ్ల శేఖర్, కలవల మల్లయ్య, రుద్రారపు కుమార్, దేవునూరి రవీందర్, ప్రియ దర్శిని, వేల్పుల రత్నం, తునికి సమ్మయ్య, కనకం వెంకట స్వామి, మొలుగూరి ప్రభాకర్, బొడ్డు ఐలయ్య, కడారి ఆదాము, రాజేందర్, రామ్ రాజేశ్వర్, రొంటాల సుధీర్, మాడుగుల ఓదెలు, తెలంగాణ రాములు, జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులతో కౌన్సిలర్ దంపతుల ఆత్మీయ సమ్మేళనం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్ 26 వార్డులో కౌన్సిలర్ గా వరుసగా నాలుగోసారి విజయం సాధించిన కేసిరెడ్డి లావణ్య - నరసింహా రెడ్డి ఆదివారం పారిశుద్ధ్య కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి వారితో సహపంక్తి భోజనం చేయడమే కాక మహిళ కార్మికులకు కానుకలు అందించారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో వరుసగా నాలుగోసారి విజయం సాధించిన కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య - నరసింహా రెడ్డిలు మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులతో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి వారి కష్టనష్టాలను, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు పోషిస్తున్న పాత్ర మరువలేదని, పారిశుద్ధ్య కార్మికుల వల్లనే హుజురాబాద్ రోడ్లు సుందరంగా కనిపిస్తున్నాయని ప్రశంసించారని కేసిరెడ్డి లావణ్య - నరసింహా రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.






## గంజు వాడకటు సంఘం ఆద్వర్యంలో ఘన సన్మానం

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:**



మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మైలారపు లింబాద్రి ని గంజ్ వాడకట్టు సంఘం ఆధ్వర్యంలో శాలువా తో ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు, న్యాయవాది పడిగల శ్రీనివాస్ మాట్లాడుతూ, మెట్ పల్లి పట్టణాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసి, మైలారపు లింబాద్రి మంచి చైర్మన్ గా చరిత్రలో నిలిచిపోవాలని అన్నారు. అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ పట్టణాన్ని సుందరం గా తీర్చి సుందర నగరం గా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో సెక్రెటరీ పాంపట్టి అరుణ్ , మహాజన్ సతీష్, దొంతుల పవన్, సామ బుచ్చయ్య, మంచాల శివకుమార్, దొంతుల అంజన్న, దొంతుల రాజు, దొంతుల శ్రీనివాస్, పాంపట్టి అనిల్, బాశెట్టి హరీష్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు హైస్కూల్ గ్రౌండ్ లో సంసద్ క్రీడా మహోత్సవాలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడలను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ లో ఈనెల 2వ తేది సోమవారం హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో సంసద్ క్రీడా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఈ క్రీడా మహోత్సవంలో హుజురాబాద్ అసెంబ్లీ స్థాయిలోని యువజన సంఘాలు, డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కో ఆర్డినేటర్ మాడ వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కో ఆర్డినేటర్లు మాధని నరసింహ రాజు, ఆకుల రాజేందర్, కనుమల గణపతి, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, దొంతరవెణ రమేష్ యాదవ్, తిప్పపతి రాజు, కొలిపాక వెంకటేష్, మోటపోతుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగాపూర్ లో కుమ్మరి ప్రజా ప్రతినిధులకు సన్మానం



**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ఇటీవల జరిగిన వివిధ ఎన్నికల్లో విజయం సాధించిన కుమ్మరి కులస్తుల ప్రజా ప్రతినిధులకు కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లో సన్మానం జరిగింది. హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గా ఎంపికైన నాంపల్లి శ్రీనివాస్, సింగాపూర్ గ్రామ వార్డ్ సభ్యుడు ఇజ్జిగిరి శ్రీనివాస్ లను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... హుజురాబాద్ పట్టణంలో కుమ్మర్ల భవనం నిర్మాణం, మౌళిక వసతుల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. హుజురాబాద్ పట్టణంలోని అంగడి సెంటర్ ప్రాంతంలో కుమ్మర్లు తమ కుండలు, మట్టి వస్తువులు అమ్ముకునేలా ప్రత్యేక స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షుడు ఇజ్జిగిరి బిక్షపతి, సభ్యులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులుగా కొమ్మాట అశోక్

**ముస్తాబాద్ ప్రభాత వార్త.**



.బందనకల్ గ్రామానికి చెందిన కొమ్మాట అశోక్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధ్యక్షులుగా ఆదివారం నియమించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ పార్టీ అధ్యక్షులు ఇబ్రమ్ శేఖర్ ఆదేశాల మేరకు ఈ పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు నా వంతు కృషి పార్టీకి చేస్తానని,జిల్లాలోని నిరుపేద అట్టడుగు వర్గాల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని అన్నారు.తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రైతులపై రేవంత్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతులను నిండా ముంచుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం ఆదివారం ఆరోపించారు.మండల కేంద్రములోఆయన మాట్లాడుతూ రైతు భరోసా నిధులను ఈ సీజన్ తో కలిపి వరుసగా నాలుగు సార్లు విడుదల చేయకుండా రైతులను నిరాశపరిచిందని ఆరోపించారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 లక్షల మంది రైతులు పెట్టుబడి సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.మూడు ఎకరాల రైతులకు సుమారు రూ.72 వేల వరకు బకాయిలు పేరుకు పోయాయని, మొత్తం రాష్ట్రంలో రూ. 15 వేల కోట్లకు పైగా రైతుల సొమ్ము నిల్వలో ఉందని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ వాగ్దానాలను అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## అమరులైన మాదిగ బిడ్డలకు నివాళి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఎస్సి వర్గీకరణ కోసం పోరాటంలో అమరులైన మాదిగ బిడ్డలకు మండల కేంద్రములోఆదివారం నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలోనాయకులు మంద రాజు,సురేష్,తడ్కపల్లి భూమయ్య,గుండేటి రాజు,పసుల వెంకటి, రాగటి దేవదాస్,తడకపల్లి రాములు,మంద రవి, దొంతి అశోక్ పాల్గొన్నారు.

## అర్వపల్లిలో కోతుల బెడద నివారణకు పంచాయతీ చర్యలు

**జాజిరెడ్డిగూడెం మార్చి 01 (ప్రభాత వార్త):**



అర్వపల్లి గ్రామ పంచాయతీలో గత కొద్ది రోజులుగా తీవ్రమైన కోతుల బెడదతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్ పిల్లలు, మహిళలు, ఇంటివద్ద, షాపుల్లో కోతుల దాడులు పెరగడంతో సమస్యను నియంత్రించేందుకు పంచాయతీ ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలో అర్వపల్లి సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ రావు, ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్ ముదిరాజు ఆధ్వర్యంలో కోతులను పట్టించే కార్యాచరణను ప్రారంభించారు. సీతారాంపురం ఆవాస గ్రామం 9వ వార్డు మెంబర్ అంకిరెడ్డి ప్రవీణ్, 10వ వార్డు మెంబర్ మాతంగి రేణుక, సైదులు తమ తమ వార్డుల్లో కోతుల సమస్య తీవ్రతను పంచాయతీకి తెలియజేశారు.కోతుల పట్టింపు కార్యక్రమానికి సీతారాంపురం గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వార్డు సభ్యుల సమక్షంలో విరాళాలను అందజేయడం విశేషం. కోతుల బెడద నుండి గ్రామాన్ని విముక్తి చేయాలనే లక్ష్యంతో ప్రజలు ఐక్యంగా పంచాయతీకి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతారాజు శ్రీను, గుర్రాల సంతు, గుర్రాల నవీన్, కుర్రే రాజీవ్, మురళి, ఓర్సు చిరు, దేశాపాక మహేష్, గణేష్, మాతంగి వెంకన్న, ప్రవీణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఈ చర్యలు విజయవంతం అవుతాయని సర్పంచ్ విద్యాసాగర్ రావు తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి 3 లక్షల విరాళం



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఇల్లంతకుంటలోగల అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధికి జి ఎస్ ఆర్ ట్రస్ట్ వారు ఆదివారం 3 లక్షల విరాళం అందజేశారు.మండలములోని చింతలకుంట వాస్తవ్యులు గడ్డం సచ్చిందర్ రెడ్డి, రమాదేవి ఆధ్వర్యంలోహరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో ధ్వజస్తంభం ఇత్తడి లోహంతో తయారు చేయబడిన తొడుగు చేయించడానికి విరాళాన్ని అందించారు.ఈ కార్యక్రమంలోట్రస్ట్ కార్యదర్శి గడ్డం జీవన్ రెడ్డి,అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 20వ రోజుకు చేరిన రైతు దీక్ష



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని పెద్దలింగాపూర్ లో కాళేశ్వరం11ప్యాకేజ్ 6 కెనాల్ పనులు పూర్తి చేయాలనీ చేపట్టిన రైతుల దీక్ష ఆదివారం తో 20వ రోజుకు చేరింది.స్థానిక సర్పంచ్ గన్నారం వసంత నర్సయ్య రైతుల పక్షాన సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,రైతులు పాల్గొన్నారు.

## నలుగురు కౌన్సిలర్లకు ఘనంగా సన్మానం

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**



పట్టణంలోని నూతనంగా ఎన్నుకున్న నాలుగు వార్డుల కౌన్సిలర్లను పట్టణంలోని పెద్ద బజారు హనుమాన్ మందిరంలో ఆర్యవైశ్య వాడకట్టు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 13వ వార్డు బుర్ర నారాయణ గౌడ్ 14వ వార్డు వెంగల లీల లక్ష్మీ ్ర నరసయ్య 27వ వార్డు కాసర్ల పద్మ 28వ వార్డు అడిచర్ల రూప సాయి కృష్ణ కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లకు సంగం అధ్యక్షుడు పోకల వేణుగోపాల్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సన్మానించినారు.వాడకట్టుకు సంబంధించిన సీతారాముల ఆలయానికి , పెద్ద బజార్ హనుమాన్ టెంపుల్ కు కొత్తగా ఎన్నుకున్న కౌన్సిలర్లు అన్ని విధాల సహాయం పడతామని తెలిపారు. వార్డుల్లోని పరిశుభ్రత మరియు తాగునీటి విద్యుత్ దీపాలు డ్రైనేజీ సమస్య వార్డులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.పోస్ట్ ఆఫీస్ వద్ద శ్రీ సీతారాముల వారి ఆలయం వద్ద మార్చ్ 27న జరిగే శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి గుడి నిర్మాణానికి అలాగే స్థలం కొనుగోలుకు మా నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటావని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడకట్టు అధ్యక్షులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## మొబైల్స్ యూనియన్ కమిటీ ఎన్నికలు

**సూర్యాపేట టౌన్, మార్చి 01, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని కిరాణా ఫ్యాన్సీ మర్చంట్స్ వేదికగా ఆదివారం జరిగిన మొబైల్స్ కమిటీ యూనియన్ ఎన్నికలు ఉత్సాహంగా సాగాయి. మొత్తం 79 మంది సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో కమిటీ కార్యవర్గం ఎన్నికైంది. ఇందులో అధ్యక్షుడిగా గౌస్, సెక్రటరీగా సూరి, కోశాధికారిగా జయప్రసాద్ ఎన్నికయ్యారు. వరుసగా మూడవసారి ఈ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. ఎన్నికల పరిశీలకులుగా బండి శ్రీనివాస్, జలగిరి నాయుడు, బత్తుల శశి, శ్రవణ్ వ్యవహరించారు. ఎన్నిక అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సిరిసిల్ల వార్త



## నూతన గ్రామపంచాయతీ పనులు ప్రారంభం

**గంభీరావుపేట,ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో అర్ధాంతరంగా నిలిచిన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ నక్క ప్రశాంత్ ఆదివారము ప్రారంభించారు. సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ భవన నిర్మాణ పనులు చేపట్టి స్లాబు వేయించారు. త్వరిగతిన పనులు పూర్తయ్యేలా తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపడుతున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోల రాజు, వార్డు సభ్యులు గోండ్లే తిరుపతి, గాడిచర్ల రాకేష్, యాడారపు దేవరాజు, బోనకొండ నవీన్, గాదం ఎల్లం లతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల దేవాదాయ కమిటీ నూతన కార్యవర్గం ఎంపిక

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం ముచ్చర్ల దేవాదాయ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అనంత పద్మ నాభస్వామి ఆలయంలో గ్రామ పురోహితులు ప్యారక వెంకట రమణ చారి అధ్యర్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. నూతన కమిటీ చైర్మన్ వంగ పద్మారెడ్డి,వైస్ చైర్మన్ కావేటి దుర్గేష్, ,ప్రధాన కార్యదర్శి కాల్వ మహేష్ లు ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క ప్రశాంత్, ఉప సర్పెంచ్ కోలరాజు, కమిటీ సభ్యులు కావేటి తిరుపతి, కోడిమోజు బ్రహ్మాచారి, గుమ్ముల మల్లేశం, వీరబత్తిని శ్రీకాంత్, బోనకొండ బాలరాజు, కాల్వ రామచంద్రం లతోపాటు పలు కులసంఘాల సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనంతారంలో ఉచిత వైద్య శిబిరం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలోకరీంనగర్ అపెక్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్,ఆద్య పిల్లల హాస్పిటల్ వైద్యుల నేతృత్వంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్లు ఎండి అల్మాస్ తాలిబ్,ఎండి భరత్ వైద్య సేవలు అందించారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన శిబిరంలో సుమారు 300 మందికి ఈసీజీ,జీఆర్బీఎస్,షుగర్,బీపీ తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు.ప్రతి ఒక్కరు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చున్నారు.అవసరమైనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చని సూచించారు.శిబిరం ఏర్పాటు చేసిన వైద్య బృందానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శక్తివంతమైన భారతదేశంలోనే ప్రపంచశాంతి

-వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్నిర్మాణం

-ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ గంట తిరుమల్ జీ

జగిత్యాల, బ్యూరో ప్రభాతవార్త:



శక్తివంతమైన భారతదేశం తోనే ప్రపంచశాంతి, వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్ నిర్మాణం జరుగుతుం దని, ఆ దిశగా ఆర్ఎస్ఎస్ గత వంద సంవత్సరాలుగా నిత్య శాఖ మాధ్యమంగా కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ గంటా తిరుమల్ జీ అన్నారు. ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జగిత్యాల గీతా విద్యాలయం మైదానంలో జగిత్యాల నగర మహా సాంఘిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 23 శాఖలకు చెందిన సుమారు 500 మంది స్వయం సేవకులు ఒకే చోటకు చేరి నిత్య శాఖ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన గంట తిరుమల్ జి మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా విదేశీయుల పాలనలో తమ అస్తిత్వాన్ని కోల్పోయిన ఈ



జాతిని తిరిగి పునర్నిర్మించడానికి ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ తనకు తానుగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించదని, కేవలం నిత్య శాఖ ద్వారా వ్యక్తి నిర్మాణ కార్యక్రమాలను మాత్రమే నిర్వహిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ద్వారా శిక్షణ పొందిన స్వయం సేవకులు వివిధ రంగాలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తారని వివరించారు. ఆర్ఎస్ఎస్ కు ప్రతిరోజు ఒక గంట పాటు నిర్వహించే నిత్య శాఖ ప్రాణం వంటిదన్నారు. శాఖలు బలోపేతమైతేనే వివిధ క్షేత్రాలు బలంగా ఉంటాయన్నారు. ఈ దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందన్నారు. శక్తివంతమైన భారతదేశం ద్వారానే ప్రపంచశాంతి సాధ్యమవుతుందని ఆదిశగా ఆర్ఎస్ఎస్ చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జగిత్యాల నగర సంఘచాలక్ జిడ్గే పురుషోత్తం, నగర కార్యవాహ రాజేంద్రప్రసాద్, మల్లేశం, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో ప్రశంసా పత్రం

-రెండుసార్లు ప్రశంస పత్రానికి ఎంపికైన ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని పి.ఎం.శ్రీ ఎం.పీ.పీ.ఎస్ బీర్ పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జపాక సుదర్శన్ రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ లో ప్రశంసా పత్రము పొందినట్టు తెలిపినారు. సర్. సి వి రామన్ జయంతి ఫిబ్రవరి 28 న నేషనల్ సైన్స్ డే సందర్భంగా స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ గోదావరి ఆడిటోరియంలో హైదరాబాదులో రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించాగా"డెవలపింగ్ సైంటిఫిక్ టెంపర్ అండ్ క్రిటికల్ థింకింగ్" థీమ్ లో భాగంగా భాగస్వామ్యం అయినట్టు తెలిపారు. ఇందులో వివిధ జిల్లాల నుండి రాష్ట్రస్థాయిలో మొత్తం 105 పరిశోధన పత్రాలు సమర్పించారని అందులో 32 పరిశోధన పత్రాలు బెస్ట్ గా



ఎంపికైనాయని తెలిపారు. బెస్ట్ పత్రాలలో జగిత్యాల జిల్లా నుండి బీర్ పూర్ మండలానికి చెందిన ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ టైటిల్ ఆఫ్ ద టాపిక్.. "ప్రోగ్రెసివ్ త్రో సైంటిఫిక్ టెంపర్ టు ఎన్ హన్స్ ఎథికల్ వ్యాల్యూస్ ఎమాంగ్ ద స్టూడెంట్స్" "శాస్త్రీయ దృక్పథం ద్వారా విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించడం" అనే పరిశోధన పత్రం సమర్పించాగా పరిశోధన పత్రం రాష్ట్రస్థాయిలో ఎంపికైంది. ఇప్పటికీ రెండుసార్లు ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ , రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ లో ఎంపికైనరు. గత సంవత్సరం," గుడ్ ఫుడ్ గుడ్ ఎడ్యుకేషన్" అనే పరిశోధన పత్రం ఎంపికైంది ఆని తెలిపారు. ఇప్పుడు రెండవసారి ఆదివారం రోజున రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ లో పాల్గొని తన పరిశోధన పత్రం ను ప్రెజెంటేషన్ చేయగా గౌరవనీయులు ఎస్.సి. ఈ. ఆర్ .టి డైరెక్టర్ జి.రమేష్ చేతుల మీద నుండి ప్రశంస పత్రమును మరియు డెవలప్మెంట్ సైంటిఫిక్ టెంపర్ అండ్ క్రిటికల్ థింకింగ్ 2026 పరిశోధన పత్రంల మాడ్యూల్ ను ఇచ్చి ప్రోత్సహించి అభినందించినట్టు తెలిపారు. బరాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ లో బీర్పూర్ గ్రామ పాఠశాల బోధించే ఉపాధ్యాయులు ఎంపికై అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించినందుకు గాను గ్రామస్తులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథ్స్ అండ్ సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ ఎ.వాణి మరియు ఈడి మధుసూదన్ జడ్జిమెంట్స్ విజయభాస్కర్ రెడ్డి ,శ్యామ రావు మరియు వివిధ జిల్లాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన తుంగూర్ పాలకవర్గం..

పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం

స్వచ్ఛ తుంగూర్ లక్ష్యం.. శ్రమదానమే మార్గం

సర్పంచ్ రాజగోపాల్ రావు

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో గ్రామ పరిశుభ్రత పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు గ్రామ పాలకవర్గం వినూత్నంగా స్పందించింది. ఆదివారం గ్రామ నడిఒడ్డున ఉన్న బతుకమ్మ వాగు వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు స్వయంగా తొలగించి శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు మాట్లాడుతూ.. "బతుకమ్మ వాగు గ్రామానికి ఆకర్షణగా ఉండాలి కానీ, చెత్త కుప్పగా మారకూడదు. ఇక్కడ చెత్త వేయవద్దని పలుమార్లు అవగాహన కల్పించినా, చాటింపు వేయించినా మార్పు రాకపోవడం విచారకరం. అందుకే ప్రజల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో మేమే నేరుగా క్షేత్రస్థాయిలోకి దిగి ఈ శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టాం" అని తెలిపారు. స్వచ్ఛ తుంగూర్ లక్ష్యంగా శ్రమదానమే మార్గమని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు గ్రామాన్ని కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై, మురుగు కాలువల్లో చెత్త వేయడం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది, కావున ఎవరూ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని సూచించారు. పంచాయతీ



సిబ్బందికి గ్రామస్తులు సహకరించి, చెత్తను నిర్ణీత ప్రాంతాల్లోనే వేయాలని ఈ విధంగా పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తూ తుంగూరు గ్రామ పాలకవర్గం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం లింగన్న, వార్డు సభ్యులు బండారి తిరుపతి, ఇంద్రాల తిరుపతి, దోసరాపు శ్రీనివాస్, ఉయ్యాలా రాజశేఖర్, మర్రిపెల్లి లాస్య శ్రీనివాస్, మామిడిపెల్లి అనూష రవిచంద్ర, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# జగిత్యాల వార్త



## భక్తిశ్రద్ధలతో హనుమాన్ పూజలు

-పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ రఘురాముల కోట గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాగుల ప్రదీప్ రాజశేఖర్, గ్రామ ముఖ్య నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సన్మానించిన మున్సిపల్ చైర్మన్

జగిత్యాల టౌన్ ప్రబాతవార్త :

జగిత్యాల లోని ఓల్డ్ హై స్కూల్ లో ఇటీవల నిజామాబాదు లో జరిగిన రాష్ట్ర స్థాయి సి ఎం కప్ బాస్కెట్ బాల్ పోటీలలో జగిత్యాల జిల్లా బాలుర జట్టు తృతీయ స్థానం, బాలికల జట్టు నాలుగవ స్థానం సాధించిన క్రీడా కారులకు మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మెమంటోలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ. కార్యక్రమంలో హరి, పిడి లు విశ్వ ప్రసాద్, నిరంజన్, క్రిష్ణ ప్రసాద్, అజయ్, వేణు, సీనియర్ క్రీడాకారులు లక్ష్మణ్, రాజేందర్, శేషి, నరేష్, వినయ్, అనిల్, సామ్రాట్ లు పాల్గొన్నారు.

## ఆదర్శ జిల్లా ట్రెజరీ అధికారిణి సోఫియా

తెలంగాణ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా ట్రెజరీ అధికారిణి గా చింతల సోఫియా ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఆదర్శ సేవలు అందించారని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కొనియాడారు. శనివారం రాత్రి వరకు వి. కే. బి. ఫంక్షన్ హాలు లో కొనసాగిన జిల్లా ట్రెజరీ అధికారి సీ. హెచ్. సోఫియా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం లో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యవర్గ ప్రతినిధులు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పాల్గొని మెమంటో, పుష్ప గుచ్చాలు అందించి శాలువాల్తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి లు సోఫియా ఆధ్వర్యంలో ట్రెజరీ సిబ్బంది ముఖ్యం గా పెన్షనర్లకు సేవలు అందించిన ఏ టి వో. మధు కుమార్, ఎస్టీవో గణేష్, అసిస్టెంట్ రవి ల ను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి, నాయకులు గౌరి శెట్టి విశ్వనాథం, పూసా ల అశోక్ రావు, ఎం. డి. యా కూబ్, గంగాధర్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివా నందం, మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఎఎస్పీ రుత్విక్ సాయి బదిలీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ ఎఎస్పీ రుత్విక్ సాయిని బదిలీ చేస్తూ శనివారం రాత్రి డిజిపి శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో హైదరాబాద్‌లోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌ను వేములవాడకు బదిలీ చేశారు. రెండు నెలల క్రితమే వేములవాడ ఛార్జి తీసుకున్న రుత్విక్ సాయిని బదిలీ చేయడం వెనుక రాజకీయ ఒత్తిళ్ల కారణమని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఆయన బదిలీపై ఎలాంటి అనుమానం లేదని, సాధారణ బదిలీలో భాగంగా బదిలీ అయినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

## మర్రిపల్లిలో ఘనంగా శ్రీ రామభద్ర స్వామి కళ్యాణం..

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి..

వొడితల ప్రణవ్..త్వరలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ..






**కమలాపూర్: ప్రభాత వార్త.** కమలాపూర్ మండల పరిధిలోని మర్రిపల్లి గ్రామంలో గల శ్రీ రామభద్ర స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, శ్రీ రామభద్ర స్వామి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భగవంతుణ్ణి వేడుకుంటున్నట్లు తెలిపారు. ఆ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోశారు. అనంతరం వారు భక్తులతో కలిసి అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, అర్చకులు ఘన స్వాగతం పలికారు. భక్తులతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడింది. తదుపరి మర్రిపల్లి గూడెంలోని డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రణవ్ సందర్శించారు. త్వరలోనే అర్హులైన అందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిపల్లి గ్రామ సర్పంచ్ రాజు, మార్కెట్ చైర్మెన్ రూప్సీ రవీందర్, మార్కెట్ డైరెక్టర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరిన వేళ

పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు...



**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:** పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కొమ్ము స్వప్నరమేష్ ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశానికి కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు హాజరై గ్రామంలో మొదటి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదవాడి సొంతింటి కళ నెరవేరిందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల వెంకటేష్, జమ్మికుంట మాజీ ఎంపీపీ నేరెళ్ల రాజమల్లుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకమల్ల అశోక్, జమ్మికుంట మండల మాజీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎగ్గేటి కుమారస్వామి, ఎగ్గేటి శ్రీనివాస్ వార్డు సభ్యులు తాళ్లపల్లి ఆంజనేయులు వంగ రాణీ, మంగ అశోక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కృతజ్ఞత సభకు హాజరైన ఉద్యమకారులకు కృతజ్ఞతలు

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎక్కేటి సంజీవరెడ్డి



**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞత సభ ఫిలింభవన్లో నిర్వహించగా కృతజ్ఞత సభకు హాజరైన ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎక్కేటి సంజీవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమకారులు కరీంనగర్ అమరవీరుల స్థూపం నుండి ర్యాలీగా బయలుదేరి ఫిలిం భవన్ వరకు జరిగింది. కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి కమిటీ వేయడం జరుగుతుందని ప్రకటించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా హైకోర్టులో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి 8 వారాల్లో ఇళ్ల స్థలాలు, పెన్షన్లు ఇవ్వాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపడానికి ఈ రోజు సమావేశం పెట్టడం జరిగిందని తెలిపారు. కరీంనగర్ జిల్లా నుండి హుజూరాబాద్, వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంట, కమలాపూర్ నుండి తరలివచ్చిన తెలంగాణ ఉద్యమకారులు అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగపెల్లి సర్పంచ్ నకిర్త రాజు, నీల నాగరాజు, కనివేని సతీష్ కుమార్, నర్ర భూమిరెడ్డి, చంద్రారెడ్డి, రామంచ భరత్, ఎండి రహీం, మాజీ సర్పంచ్ శంకరయ్య, అశోక్, దప్పెట రాజు, వేణు మల్లారెడ్డి, పాకాల మల్లారెడ్డి, ఊరడి మల్లారెడ్డి, జిల్లల మల్లారెడ్డి, అబిడి శ్రీపాల్ రెడ్డి, పుల్ల కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికురాలు మైన రమ భర్త రాములు అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఇటీవల రిటైర్డ్ ఉద్యోగి మద్దూరి రాజనర్సు మృతి చెందగా మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇరువురి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)తో పాటు వైఎస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ తదితరులు పాల్గొన్నారు.





# హుజూరాబాద్ వార్త



## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరవీరులకు అంకితం. అంకిల్ల రాజు.



**కమలాపూర్: ప్రభాత వార్త.** ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఆదివారం మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరులకు ఎంఆర్పిఎస్ కమలాపూర్ మండల ఇన్చార్జ్ శరీరపు రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో విరోచితమైన పోరాటం చేసి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలనువర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు తెలుపుతూ కన్నీటి నివాళులు అర్పించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. అదేవిధంగా మాదిగ అమరవీరుల ఆశయాలను నెరవేర్చారు. మాదిగ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి అని ఎస్సీ వర్గీకరణ ఫలితాలు మాదిగ సమాజం పొందుతున్న వేళ అని ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరవీరులకు అంకితం అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పుల్ల కుమారస్వామి, కొయ్యడ బిక్షపతి, మాట్ల ప్రవీణ్, శనిగరపు రాజు, పోగుల మల్లయ్య, చిరంజీవి రత్న మాదిగ తదితరులు పాల్గొన్నారు. మాదిగ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారి ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తామని పాల్గొన్న వారు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త

ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాల 200910 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం టేకుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలలో ఉద్యోగ వ్యాపార రీత్యా స్థిరపడిన విద్యార్థులు 16 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అప్పుడు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి మార్గదర్శకులుగా నిలిచిన గురువులను ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు సంపత్, ఐలయ్య, మల్లికార్జున్, రమేష్, గణేష్, ఎల్లస్వామి, కిషన్, రామచంద్రం లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వంశీ, ప్రదీప్, రాజేష్, ప్రశాంత్, గగన్, దేవేందర్, రోజా లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ జావిద్‌ను శాలువాలతో సన్మానించిన ఆటో డ్రైవర్లు...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:** జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ ( జావిద్ )ను ఆదివారం కొత్తపల్లి మడిపల్లి చౌరస్తా ఆటో యూనియన్ సభ్యులు తన నివాసంలో కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ జావిద్, మాట్లాడుతూ స్త్రీలకు ఫ్రీ బస్సు పథకం అమలు అయిన రోజు నుండి ఆటో డ్రైవర్ల పరిస్థితి దీనంగా మారిందని కడు బీదరికంలో ఉండే ఆటో డ్రైవర్లు రెక్కాడితే గాని కడుపు నిండని పరిస్థితుల్లో ఉన్నారని ప్రభుత్వపరంగా ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూమ్ ల సౌకర్యం కల్పించాలని తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఆటో డ్రైవర్ల పై ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కే. శ్రీనాథ్, క్యాషియర్ కుమార్, మాజీ ప్రెసిడెంట్ ఎండి. హబీబ్ పాషా, రామారావు, మల్లేష్, రమేష్, డి. శ్రీనివాస్ సురేష్, మామిడి రాజేందర్, ఆటో డ్రైవర్ల తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌లో నిషేధాజ్ఞలు అమలు

### సీపీ అంబర్ కిషోర్ ఝూ వెల్లడి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్లలో ప్రజల భద్రత నిమిత్తం బహిరంగ మద్యపానం, డీజే సౌండ్స్, అనుమతి లేని డ్రోన్లపై నిషేధాన్ని పొడిగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు మార్చి 1 నుండి ఏప్రిల్ 1 వరకు అమల్లో ఉంటాయని, నిబంధనలు అతిక్రమిస్తే భారతీయ న్యాయ సంహిత (బీఎనఎస్) సెక్షన్ 223, సిటీ పోలీస్ చట్టం 1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా మహిళల రక్షణ, రోగులు మరియు విద్యార్థుల సౌకర్యార్థం డీజేలను నిషేధించామని, అత్యవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతితోనే మైక్ సెట్లు వాడాలని సూచించారు. ఇదే కాలంలో సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, సభలు నిర్వహించినా లేదా బంద్‌ల పేరిట బలవంతంగా మూసివేయించినా చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ స్పష్టం చేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



## జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం

### పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్‌బుక్స్ పంపిణీ

**గోదావరిఖని, ప్రభాత వార్త:**
ప్రముఖ ఐఏఎస్ అధికారి పరిపండ్ల నరహరి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ నాయకుడు లంక సురేష్ సమన్వయంతో పేద విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే ఎగ్జామ్ ప్యాడ్లు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులతో పాటు మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ బృందం సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్య సామగ్రిని అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లంక సురేష్ మాట్లాడుతూ, పరిపండ్ల నరహరి ప్రస్తుతం ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తూ విశిష్ట సేవలందిస్తున్నారని తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరాన్ని పరిశుభ్రత, హరిత వాతావరణంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేసి ఉత్తమ ఐఏఎస్ అధికారిగా ప్రశంసలు పొందారని కొనియాడారు. దేశవ్యాప్తంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాల్లో ఇండోర్‌కు నెంబర్ వన్ స్థానం సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని



పేర్కొన్నారు. తెలంగాణలో జన్మించిన నరహరి, స్వస్థలాన్ని మరవకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆలయ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఉచిత కంటి శిబిరాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం వంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి సేవలందిస్తున్నారని చెప్పారు. జన్మదినాన్ని ఆర్భాటంగా కాకుండా సేవా దృక్పథంతో జరుపుకోవడం ద్వారా యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు, స్థానికులు ఫౌండేషన్ సేవలను అభినందించారు.

## జీడీకే1ఇన్‌క్లైన్ గని సిబ్బంది అరుదైన రికార్డు

**గోదావరిఖని, ప్రభాత వార్త:**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం ఏరియా1 పరిధిలోని జీడీకే1 ఇన్‌క్లైన్ గనిలో ఫిబ్రవరి 28న నిర్వహించిన ప్రొడక్షన్ డే విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గని సిబ్బంది సమిష్టి కృషితో 806 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి, 736 టన్నుల డిస్పాచ్ నిర్వహించారు. అదేవిధంగా 1.2 ఓఎంఎస్ సాధించి ఇటీవల సంవత్సరాల్లోనే అత్యధిక రికార్డును నమోదు చేశారు. ఒకరోజు నిర్దేశిత లక్ష్యం 656 టన్నులు కాగా, లక్ష్యాన్ని గణనీయంగా మించి ఉత్పత్తి సాధించడం గని సిబ్బంది పట్టుదల, కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా రామగుండం ఏరియా1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ గని సిబ్బంది, అధికారులు, సూపర్వైజర్లు, యూనియన్ ప్రతినిధులు అందరినీ అభినందించారు. ఏజెంట్ ఎల్. రమేష్, మేనేజర్ సుధీర్ జక్కుల్వార్ సహా సిబ్బంది అందరి కృషి వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షి ంచారు

## ఓదెల మల్లన్నను దర్శించుకున్న జడ్జి

**ఓదెల, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి వెంకట సచిన్ రెడ్డి ముందుగా ఆలయానికి వచ్చిన జడ్జికి ఆలయ కమిటీ సభ్యు, అధికారులు, అర్చకులు ఆలయ లాంచనాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం జడ్జి వెంకట సచిన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో స్వామివారికి అభిషేకం చేసి మొక్కులు చెల్లించుకున్నా రు జడ్జి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, ఆలయ ఈవో సదయ్య ప్రధాన అర్చకులు వీరభద్రయ్య సాల్వాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అలాగే స్వామివారి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు

# మిత్రుల మానవత్వం.. స్నేహం అంటే వారిదే

### ఆపదలో ఉన్న మిత్రుడికి 30వేలు సహాయం

### అక్షరాల అనుబంధం ఆర్థిక సాయం వరకు

**జూలపల్లి, ప్రభాతవార్త:**




2003-2004 తేలుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న హనుమాండ్ల అభిషేక్ ఇటీవల ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న తోటి మిత్రులందరూ స్పందించి, తమ స్నేహబంధం గొప్పతనాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్న మిత్రుడిని ఆదుకోవాలనే సంకల్పంతో ఆ బ్యాచ్ పాత విద్యార్థులందరూ కలిసి రూ. 30,000 (ముప్పై వేల రూపాయల) ఆర్థిక సాయాన్ని సేకరించి అతనికి అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో సంగెం వేణుగోపాల్, శ్రీరాముల చారి, గోస్కుల సంపత్, ఈర్ల రాజు, చొప్పరి అజయ్, మారం కిషోర్ స్వయంగా పాల్గొని అభిషేక్‌కు భరోసానిచ్చారు. చదువుకున్న రోజుల్లో పెనవేసుకున్న అనుబంధం ఇప్పటికీ అలాగే ఉందని, ఒక మిత్రుడికి కష్టం వస్తే అందరం అండగా ఉంటామని నిరూపించిన ఈ బృందాన్ని స్థానికులు, తోటి విద్యార్థులు ఎంతగానో అభినందిస్తున్నారు. ఆసుపత్రిలో కోలుకుంటున్న అభిషేక్‌కు ఈ మొత్తం వైద్య ఖర్చుల నిమిత్తం ఎంతో తోడ్పాటునిస్తుందని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

## అంబరాన్నంటిన ఫెదర్స్ - 2026" వీడ్కోలు

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో 10వ తరగతి విద్యార్థుల కోసం 9 వ తరగతి విద్యార్థులు ఫెదర్స్-2026 పేరిట వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్ విజయాలకు ఆశీర్వాదాలు అందిస్తూ ఈ కార్యక్రమం భావోద్వేగభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు వోడ్నాల రాజశేఖర్, మండల విద్యాధికారి చంద్రకళ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కార్యదర్శి శశి , ట్రాస్మా అధ్యక్షులు సూర్య స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రావు, గ్యాన్ స్కూల్ డైరెక్టర్ జె. హరి చరణ్ రావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు సరోజన, పద్మ, ప్రశాంతి, పి. లక్ష్మి హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు.

# పెద్దపల్లి వార్త



## మండలంలో ముమ్మరంగా అష్టాంగ యోగ శిక్షణ

### జూలపల్లి, అబ్బాపూర్‌లో భారీగా పాల్గొంటున్న గ్రామస్తులు

### నాలుగో బ్యాచ్ నిర్వహణతో రికార్డు సృష్టిస్తున్న యోగా క్యాంప్

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంతో పాటుగా, అబ్బాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ అష్టంగా యోగ శిక్షణ శిబిరం ఎనిమిదివ రోజుకు చేరింది. గత 8 రోజులుగా ఉదయం, సాయంత్రం రెండు బ్యాచుల వారీగా యోగ అభ్యాసకులకు శ్రీ కృష్ణ అష్టాంగ యోగ గురువు ఆచార్య శ్రీ కోటి కళింగ రాజు శిక్షణ అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం జూలపల్లి, అబ్బాపూర్ గ్రామాలలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేలా నినాదాలు చేస్తూ, జూలపల్లి, అబ్బాపూర్ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి ఆరోగ్యమే మహాభాగ్యమనే విషయాన్నీ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గురూజీ శ్రీ కోటి కళింగరాజు మాట్లాడుతూ యోగా సాధకులు తాము పొందిన యోగా శిక్షణను నిత్య జీవితంలో ఆచరించి భావి జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ప్రస్తుత ఆధునిక ఉరుకులు పరుగుల జీవితంలో ప్రతీ వ్యక్తి మానసిక ప్రశాంతతో గడిపేందుకు అష్టాంగ యోగా సాధన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జ్ఞానంతో కూడిన ఆరోగ్య ప్రయోజనాలున్న అమృత ఆహారాన్ని తీసుకుని ఉత్తమ కర్మలను చేసి మోక్షం పొందాలని సూచించారు. మళ్ళీ తదుపరి మార్చి 08న ఐదవ అభ్యసన శిబిరం మొదలవుతుందని, ప్రజలందరూ వినియోగించుకొని ఆరోగ్యంగా చింత లేకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షణ శిబిరం నిర్వాహకులు అమరగాని మమతప్రదీప్ కుమార్, ఎలిగేటి శ్రీనివాస్, కనపర్తి రాజేందర్, భాస్కర్, అబ్బాపూర్ నుండి కచ్చు కొమురయ్య, జంగం పరశురాములు, తొంటి సంపత్, దేవసాని శ్రీనివాస్, తిరుపతి, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గుండ రవి, బూస పర్శరాములు, గంప శేఖర్, కొంజర్ల బుచ్చయ్య, అట్ల ఆంజనేయులు భారీ సంఖ్యలో యోగా సాధకులు పాల్గొన్నారు.

## టాక్సీ కార్ ఓనర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**సుల్తానాబాద్, ప్రభాత వార్త:**
సుల్తానాబాద్ శ్రీ ఆంజనేయ టాక్సీ కార్ ఓనర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులుగా అనుమాల బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరు సంపత్, కోశాధికారిగా ఆడిచెర్ల పవన్, ఉపాధ్యక్షులుగా అయిట్ల రాజశేఖర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులను సభ్యులు ఘనంగా అభినందించారు. అసోసియేషన్ అభివృద్ధికి, టాక్సీ కార్ యజమానుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. సభ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉప కార్యదర్శి ఆరేపల్లి రాహుల్, కార్యవర్గ సభ్యులు బొంగోని కొమురయ్య, నల్లవెల్లి రమేష్, కొండ శ్రీధర్, టికే రాజు, టీకే వెంకటేష్, బేతి మహేందర్, తాళ్ల సతీష్, కొండ కురుమ సంపత్, చిగిరి సంపత్ రెడ్డి, గంగుల శివకుమార్ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.



## నూక పల్లి మోడల్ స్కూల్లో అడ్మిషన్ల అప్లై కి గడువు పెంపు

మల్యాల/ప్రభాతవార్త

మల్యాల మండలం నూకపల్లి మోడల్ స్కూల్లో 2026!!27 కుగాను 6 తరగతి నుండి 10 వ తరగతి వరకు ఖాళీగా ఉండే సీట్ల ప్రవేశానికై ఆన్లైన్ దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీని మార్చి 10 కి పొడిగించినట్లు ప్రిన్సిపాల్ ఆదిత్య తెలిపారు, గతంలో ప్రకటించిన విధంగాఫిబ్రవరి 28 కే దరఖాస్తులకు చివరి తేదీ ఉండగా, దాన్ని మార్చి 10 కి పొడిగించినట్లుఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులకు ఏప్రిల్ 19న ఎంట్రెన్స్ టెస్ట్ ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,

## అనాథ పిల్లలకు రూ 12,000 వేలు అందించిన సామాజిక సేవకులు సూరజ్ శివ శంకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అనారోగ్యంతో తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయారు వారి పిల్లలు అనాథలయ్యారు సమాచారం తెలుసుకున్న జగిత్యాల జిల్లా కేంద్రం కు చెందిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 12 వేల రూపాయలు అనాథ పిల్లల వద్దకు వెళ్లి అందించారు. పెద్దపెల్లి మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన కుడుదుల రవళి తల్లిదండ్రులు చనిపోయారు కొత్తపెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న రవళి వద్దకు వెళ్లి 6000 అందించారు వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన వెంగళ నవీన్ అనే భవన నిర్మాణ కార్మికుడు గత మూడు నెల క్రితం పని చేసే చోట కిందపడి కాలుకు దెబ్బలు తగిలి తాగడంతో అనారోగ్యం ఇటీవల మరణించాడు మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు సొంత ఇల్లు లేక ఇంటి యజమాని ఇంట్లో నుండి వెళ్ళగొట్టడంతో సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ కాలనీలో ఉన్న అంబా బాయి గుడి వద్ద గల ధర్మశాల లో ఆశ్రమం పొందారు సూర్య శివశంకర్ వారి వద్దకు వెళ్లి తల్లి పిల్లలకు 6000 వేలు రూపాయలు అందించారు ఈ కార్యక్రమంలో బంధువులు ఉన్నారు

## ఆత్మరక్షణకు తైక్వాండో దోహదపడుతుంది

### పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ వాణి - శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉమ్మడి కరీంనగర్ తైక్వాండో పోటీల ప్రారంభం బాల బాలికలకు ఆత్మ రక్షణ కోసం టైక్వాండో దోహదపడుతుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అన్నారు., జిల్లా కేంద్రంలోని టౌన్ హల్ లో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో ఛాంపియన్ షిప్ - 2026 పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు చదువుతోపాటు ఆత్మరక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ తైక్వాండో ద్వారా మానసిక దృఢత్వం, క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, ఆత్మస్థైరం పెంపొందుతాయన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు నాలుగు జిల్లాల నుండి సుమారు 380 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో చైర్మన్ మంచాల కృష్ణ, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ గందె కుమార్, జిల్లా అధ్యక్షులు గంగారం, తెలంగాణ టెక్నికల్ డైరెక్టర్ వెంకట స్వామి, నాలుగు జిల్లాల కార్యదర్శి సంతోష్, శ్రీనివాస్,సతీష్, రాజేందర్, ఆఫీసియల్ రెఫ్రిస్ రాజు, నాగమణి, ధరణిధర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు బీజం వేయాలి

చొప్పదండి ప్రభాతవార్త,



ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు బీజం వేయాలని భూపాలపట్నం సర్పంచ్ మడిపల్లి సంజీవ్ కుమార్ అన్నారు ఈ మేరకు భూపాలపట్నంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో వ్రతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ మేళాలో పాల్గొని మాట్లాడారు విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని అభిరుచిని పెంచుకొని నూతన ఆవిష్కరణలను సృష్టించి వారి ఎదుగుదలకు కృషి చేసుకోవాలని సూచించారు ప్రాథమిక దశ నుండే విద్య పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తు బంగారుమయం ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా నాలుగు ఐదు ఆరు ఏడు తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రయోగాలను ఆయన పరిశీలించారు పలువురు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకుని విద్యారంగంలో రాణించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి వ్రతం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రేఖ పలు ఉపాధ్యాయులు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మునిగాల విజయలక్ష్మి ్మ చందు,మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టు గౌడ్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## వానరులను తరిమేందుకు వినూత్న ప్రయోగం

రామడుగు, ప్రభాతవార్త,



రామడుగు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని లక్ష ్యంతో రామడుగు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. దాంతో కోతుల సమస్య పరిష్కారం అయ్యే విధంగా చక్కని ఆలోచన చేశారు. కోతుల్ని తరిమేందుకు ఇద్దరు వ్యక్తులకు ఎలుగుబంటి వేషధారణ వేసి కోతులు ఎక్కువగా సంచరించే జనావాస ప్రాంతాల్లో వారిని ఉంచారు. కోతులు ఎలుగుబంటి వేషధారణలో ఉన్న వ్యక్తులను చూచి వాటికి హాని చేయడానికి చూస్తున్నారనే భయంతో ఆక్కడి నుంచి పరుగులు తీశాయి. అంతేకాక ప్రాంతం దరిదాపుల్లోకి సైతం వచ్చేందుకు సాహసం చేయడం లేదు. కొన్ని వానర సమూహాలు ఇప్పటికే భయపడి చుట్టుపక్కల అటవీ ప్రాంతాల్లోకి వెళ్లిపోయాయి. ఈ వినూత్న ఆలోచన సత్ఫలితాలు ఇవ్వడంతో గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బందిని అభినందిస్తున్నారు సర్పంచి ఎండి మొయిజ్, ఉపసర్పంచి పెందోట రాజు, వార్డ్ సభ్యులు సిరిగిరి వెంకటేశం, కర్ణ శీను, నీలం లక్ష్మణ్, మామిడి శ్రావణ్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పెల్లింగ్ బీలో సత్తాచాటిన సరస్వతి విద్యార్థి

రామడుగు, ప్రభాతవార్త :

విశ్వం ఎడ్యుటెక్ నిర్వహించిన స్పెల్లింగ్ బీ జోనల్ స్థాయి పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్ స్టూడెంట్ ఉప్పు అన్విత తృతీయ బహుమతి సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్, నిజామాబాద్, బోధన్ జిల్లాల జోనల్ స్థాయి పోటీలను ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ పోటీల్లో అన్విత రాపిడ్ రౌండ్ లో తృతీయ స్థానంలో నిలిచింది. నిర్వాహకులు మెమొంటో, మెడల్ తో అన్వితను సత్కరించారు. విశ్వం ఎడ్యుటెక్ నిర్వాహకులు, పేరెంట్ పాల్గొన్నారు.




# చొప్పదండి వార్త



## కండువా కప్పుకున్నోళ్లు కాంగ్రెస్ వాళ్లు కాదు

మల్యాల /ప్రభాతవార్త

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నోళ్ళు ఒక్కరికికాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కూడా లేని వాళ్లేనని , కాంగ్రెస్ పార్టీపై ఎటువంటి వ్యతిరేకత లేదని, కావాలని బిఆర్ఎస్ నాయకులు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని మల్యాల మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ పొన్నం మల్లేశం గౌడ్, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ పార్టీ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నరసింహారెడ్డి లు ఖండించారు, కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరినట్లు పేర్కొనడం ఆవాస్తమని వారన్నారు, బిఆర్ఎస్ నాయకులు చెప్పుకునేది ఏమీ లేక కాంగ్రెస్పై బురద చల్లడం సరికాదు అన్నారు,

## 3 న చంద్రగ్రహణం కారణంగా అంజన్న ఆలయం మూసివేత

### 4 నుండి యధావిధిగా సర్వదర్శనాలు ఆర్జిత సేవలు

మల్యాల /ప్రభాతవార్త



ఈనెల 3న చంద్రగ్రహణం మూలంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఆర్జిత సేవలను నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు, అంతేకాకుండా, 3 న ఉదయం 7,30 గంటలకు శ్రీ స్వామివారికి నివేదన కార్యక్రమం అనంతరం ఆలయ ద్వార బంధనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, అంతేకాకుండా ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను కూడా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు,చంద్రగ్రహణం అనంతరం మంగళవారం రాత్రి 7 గంటలకు పుణ్యాహవచనం, సంప్రోక్షణ, తిరుమంజనం ఆరాధన నిర్వహించడం జరుగుతుందని, మరుసటి రోజు 4 న ఉదయం నుండి ఎప్పటివలె ఆలయంలో భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనం, ఆర్జిత సేవలు కొనసాగుతాయని పేర్కొన్నారు, మంగళవారం చంద్రగ్రహణం మూలంగా ఆలయం ద్వార్వర మూసివేస్తున్నందున భక్తులు గమనించాలని కోరారు,

## ఎమ్మార్పీఎస్ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా అమరులైన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ముప్పారపు రామస్వామి మాట్లాడుతూ, ఏబిసిడి వర్గీకరణ పోరాటం చేసిన అమరుల త్యాగాలు మరువలేని అన్నారు, వర్గీకరణ కోసం ప్రాణాలు కోల్పోయి అమరులైన వారికి జోహార్లు తెలిపారు, కార్యక్రమంలో గుడిసె రవి, అలంకార్,నివాస్, శివ, ఉపేంద్ర, రాజేష్, మల్లయ్య మారుతి, నరసయ్య, రాజు పాల్గొన్నారు,



# కన్నుల పండవగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

చందుర్తి ప్రభాతవార్త:





చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మీ ృ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం ఆదివారం కన్నుల పండవగా జరిగింది, ప్రతి సంవత్సరం ఆధ్యాన బ్రహ్మోత్సవాల భాగంగా స్వామివారి కళ్యాణాన్ని గ్రామపంచాయతీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు, ఉదయం 11:45



నిమిషాలకు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని నిర్వహించారు, గ్రామ సర్పంచి కటకం మల్లేశం, ఆలయ కమిటీ అధ్యక్షులు కొండ లక్ష్మణ్ స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలను సమర్పించారు.గ్రామానికి చెందిన దంపతులు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని చేపట్టారు, ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులు, కందాలై పరంకుషాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు నిర్వహించారు, కళ్యాణ వేడుకలకు గ్రామస్తులే కాకుండా చుట్టుప్రక్కల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు, కళ్యాణ వేడుకలకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ హాజరై కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి,మాజీ జెడ్పిటిసి లు నాగం కుమార్ పొద్దుపొడుపు లింగారెడ్డి, ముకుంద రెడ్డి, పులి సత్యం గౌడ్,గోట్టే ప్రభాకర్,చిలుక పెంటయ్య,నగేష్, చిలుక ఆంజిబాబు, ముస్కు పద్మ మల్లారెడ్డి, ఈసాక్, అజీమ్ తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు, భక్తులకు తీపి రెడ్డి లత కరుణాకర్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# వేములవాడ వార్త

## బండపల్లిలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సు

చందుర్తి ప్రభాత వార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో కరీంనగర్ మహాత్మ జ్యోతి బాపులే బీసి మహిళ వ్యవసాయ కళాశాల బీఎస్సీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు సినారె కల్యాణ మండపంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలోని రైతులకు గ్రామానికి సంబంధించిన వ్యవసాయ పంటలు, సాగుబడి, పంట దిగుబడులు వివిధ సమస్యలపై క్లుప్తంగా వివరించారు. గ్రామంలో సన్న కారు రైతుల వివరాలు, విలేజ్ మ్యాపు తదితర వాటిని రైతులకు వివరించారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటకం మల్లేశం, మాజీ ఎంపీటీసీ ముస్కు పద్మ రైతులు తిరుపతి రెడ్డి, అజీమ్, లక్ష్మారెడ్డి మహాత్మా జ్యోతి బాపూలే బీసీ గురుకుల మహిళా వ్యవసాయ కళాశాలలో బిఎస్సీ అగ్రికల్చర్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు హంస శ్రీ, రూప శ్రీ, రమాదేవి, సమత, అనుష రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ

గోల్డ్ మెడల్ 7 సిర్వల్ సిల్వర్ మెడల్ 6 బ్రాంజ్ మెడల్స్ 12

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా టైక్వాండో పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హల్ లో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో ఛాంపియన్షిప్ 2026 పోటీలకు కోనరావుపేట మండల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో 25 పథకాలు సాధించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి,కోచ్ శ్రీనివాస్ తెలిపారు. కయోరుగి (కొట్లాట)లో 3 బంగారు పతకాలు, ఇందులో శరణ్య, వైష్ణవి, రుచిత, విన్యాసాల్లో 6 సిల్వర్ పతకాలు హర్షిత్, రహత్ రాగశ్రీ, మహానవిత్, వర్షిత్, వైష్ణవి సాధించిగా, బ్రాంజ్ పతకాలు శ్రీవర్ధన్, రుత్విక్ పటేల్, మాన్య, మహాన్యాశ్రీ, రిషేంద్ర, నీతిషా, రిషివర్ణిక, శ్రీ శాన్వి, నిత్య, వన్షిక, రచన లు సాధించారు. కొయరిగి లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, ఋషి విద్యానికేతన్ కరస్పాండెంట్ స్వామి దాస్, తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి సంతోష్ కుమార్ అభినందించారు.

## నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త:



ప్రజా ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదల సొంతింటి కళలను సకారం చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఉప్పుల మాధవి,కొట్టె నర్సవ్వ ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా రూ,5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టామని అభివృద్ధి సంక్షేమం ప్రజా ప్రభుత్వం యెుక్క సంకల్పమని పేర్కొన్నారు. మల్యాల గ్రామానికి 60 కి పైగా ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు, అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు గృహం మంజూరు చేసి గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపటి రామస్వామి నాయకులు దొంగరి భూమయ్య, మల్లారపు రాజయ్య,సంటి ప్రసాద్,పొంచెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడితండాలో ఉచిత వైద్య శిబిరం

పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండలం బడితండ గ్రామంలో సర్పంచ్ మాలోత్ రాందాస్ ఆధ్వర్యంలో మాతృశ్రీ వేములవాడ, అశ్విని ఎల్లారెడ్డిపేట ఆసుపత్రులు సహకారంతో వైద్యాధికారులు ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలోత్ రాందాస్ మాట్లాడుతూ మాతృశ్రీ వేములవాడ,అశ్విని ఎల్లారెడ్డిపేట ఆసుపత్రుల వైద్యాధికారులు గ్రామస్తులకు ఆరోగ్యం పైన అవగాహన కల్పిస్తూ వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి తగిన మందులుఅందజేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు మాతృశ్రీ వేములవాడ, అశ్విని ఎల్లారెడ్డిపేట ఆసుపత్రుల వైద్యాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు మాలోత్ రాందాస్, జవహర్లాల్, ఉప సర్పంచ్ సరోజవినోద్, నాయకులు మధన్, రాజులతో పాటుడాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ జెడ్పిటిసి పరామర్శ

**చందుర్తి ప్రభాతవార్త:**చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కుసుంబ లింగయ్య సతీమణి కుసుంబ భూధవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని చందుర్తి మాజీ జెడ్పి టిసి నాగం కుమార్ ఆదివారం పరామర్శించారు, నాగం కుమార్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదురుగట్ల అజయ్ రామన్నపేట మూడ పల్లి మాజీ సర్పంచ్ లు బానాల రవీందర్ రెడ్డి భీమరాజు కనకరాజులు ఉన్నారు.



## మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అమలు..

ప్రభాతవార్త కోనరావుపేట:

అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అమలు జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం ప్రతి సంవత్సరము మార్చి 1న తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తారు మందకృష్ణ మాదిగ

ప్రోత్సాహంతో అమరుల త్యాగంతో వర్గీకరణ సాధించము అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొల్లె బాబు పరశురాములు సురేషు కుమ్మరి రవి బొడ్డు ప్రభాకర్ కలకోట చంద్రయ్య వివిధ గ్రామాల ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ముగిసిన బీ జోన్ లీగ్ పోటీలు

## -నేడే సెమీస్ అండ్ ఫైనల్ పోటీలు

రామగిరి ప్రభాత వార్త  మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న లీగ్ పోటీలు ముగిశాయి. ఆదివారం కొండగట్టు జేఎన్టీయూ కరీంనగర్ జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కాలేజ్ తో మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో కొండగట్టు జేఎన్టీయూ జట్టు కరీంనగర్ జ్యోతిష్మతి జట్టుపై 144 పరువుల భారీ స్కోర్ తో గెలిచింది. మొదట కొండగట్టు జేఎన్టీయూ జట్టు 226 పరుగులు చేయగా కరీంనగర్ జ్యోతిష్మతి జట్టు కేవలం 82 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్లో నాలుగు వికెట్ తీసిన అఖిల్  కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. కరీంనగర్ కు చెందిన చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ జట్టు రాకపోవడంతో



కొండగట్టు జేఎన్టీయూ జ్యోతిష్మతి జట్లకు వాఖోవర్ దక్కింది. ఆడిన రెండు మ్యాచ్లో గెలిచిన కొండగట్టు జయంతి జట్టు సెమీ ఫైనల్ కు దూసుకెళ్లింది. సోమవారం సెమీఫైనల్స్ అండ్ ఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయని మంథని జేఎన్టీయూ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి తెలిపారు.

# అడవి శ్రీరాంపూర్‌లో టీ ఫైబర్ ఇంటర్నెట్ సమస్య త్వరలోనే పరిష్కారం

## -ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త:



అడవి శ్రీరాంపూర్ గ్రామంలో టీఫైబర్ ఇంటర్నెట్ సేవల్లో తలెత్తుతున్న స్వల్ప అంతరాయంపై వినియోగదారులు ఆందోళన చెందవద్దని, అభివృద్ధి పనుల కారణంగానే ఈ ఇబ్బంది ఎదురవుతోందని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ఈ మారుమూల గ్రామానికి పైలట్ ప్రాజెక్టు ద్వారా గత 13 నెలలుగా నిరంతరాయంగా ఇంటర్నెట్ సేవలు అందుతున్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం మంథని నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జరుగుతున్న రోడ్ల వెడల్పు, మోరీల నిర్మాణ పనుల వల్ల భూగర్భంలోని కేబుల్స్ అక్కడక్కడా తెగిపోతున్నాయని, అందుకే సేవల్లో అంతరాయం కలుగుతోందని వివరించారు. ఈ విషయంలో తాను స్వయంగా టీఫైబర్ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని, సిబ్బంది ఎప్పటికప్పుడు కేబుల్స్ గుర్తించి సరిచేస్తున్నారని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు ద్వారా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను తెలుసుకుని, భవిష్యత్తులో అత్యంత నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. త్వరలోనే ఇంటర్నెట్ సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని, అభివృద్ధి పనుల దృష్ట్యా వినియోగదారులు సహకరించాలని దొడ్డ బాలాజీ విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్‌కు పూరి జగన్నాథ్ చిత్రపటం బహూకరణ

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుకు ఆదివారం గ్రామానికి చెందిన కట్టేకోల్ల వాసుసాత్విక లు పూరి జగన్నాథ్ ని చిత్రపటం బహుకరించారు. వీరు ఇరువురు ఒరిస్సా రాష్ట్రంలోని నైనీ ప్రాజెక్టు ప్రాంతంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి నుండి పూరి జగన్నాథ్ ని చిత్రపటం తో పాటు దేవుని ప్రసాదం అందించారు. అదేవిధంగా సర్పంచ్ గా ఎన్నికైనందుకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కట్టెకొల్ల సాయికిరణ్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన ఎగదండి బుజ్జవ్వ, తన భర్త ఆటో కార్మికుడు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులకు సర్పంచ్ కుంటెల్లి నాగరాజుతో పాటు గ్రామస్థులు రూ.30వేల నగదును అందజేసి చేయూతనందించారు. బాధిత కుటుంబాన్ని దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ సాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# స్మశాన వాటికలో సోలార్ ప్రాజెక్టు వద్దు

## సీపీఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలోని స్మశాన వాటికలో నిర్మిస్తున్న సోలార్ ప్రాజెక్టును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ.. ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న స్మశాన వాటికలో సోలార్ ప్రాజెక్టు నిర్మించడం అత్యంత అన్యాయమని మండిపడ్డారు. మరణించిన వారి జ్ఞాపకార్థం నిర్మించుకున్న సమాధులు, గోరీలను చూసుకునే అవకాశం లేకుండా చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మరియు కలెక్టర్ స్పందించి ఈ ప్రాజెక్టును వేరే చోటుకు మార్చాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీ.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్ మాట్లాడుతూ.. గ్రామంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రజలు సమాధుల కోసం వాడుకునే స్మశాన వాటికలోనే ప్రాజెక్టు నిర్మించడం సరైనది కాదన్నారు. ఈ దీక్షలో సీపీఎం నాయకులు కుమ్మరి నవీన్, మోదుంపల్లి శ్రవణ్, కుమ్మరి స్వర్ణ ప్రకాష్, సూరజ్ మరియు గ్రామస్తులు చాటకొల్లా తిరుపతి, సారయ్య, రాజయ్య, కొడపాక స్వామి, మల్లేశం, కొడుపాక వీరస్వామి, సందీప్, ఓదెలు, కుర్మ శివ తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ సభ

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ మోర పెల్లి గ్రామంలో ఆదివారం రోజున అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పాటు కొనసాగిన సామాజిక ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరులను ఘనంగా స్మరించుకొని వారి ఆశయమైన ఎస్సీ వర్గీకరణను సాధించుకొని నేడు ఫలితాలను జాతి పొందుతున్న ఈ సందర్భంలో మాదిగ అమరుల త్యాగాలను ఎలుగెత్తి చాటి చెప్పి.వారి జ్ఞాపకాలను మనసునిండా స్మరించుకోవాలని వారు కోరారు,




# పేరుకపోయిన సమస్యల పరిష్కారం దిశగా చర్యలు

## హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ లోని గొల్లపల్లి లో గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన ఉన్న సమస్యలను ఆదివారం గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి సందర్శించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు.గత 30 సంవత్సరాల పై నుండి గొల్లపల్లి లో నివాసం ఉంటున్న సంఘం గట్టయ్య, జంగిలి చంద్రయ్య, జంగిలి కుమార్ యెక్క గృహ లకు నీటి సరఫరా , విద్యుత్ స్థంబాలు, రహదారి రోడ్డు మరియు డ్రైనేజీ వ్యవస్థ సమస్యల ను పరిష్కారించాలని వివరించగా వారి సమస్యల పైన సానుకూలగా స్పందించిన సర్పంచ్ శారద పరిష్కార దిశ గా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా నీటి ఎద్దడి లేకుండా చేతి బోర్ ల ను పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి కీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొయ్యడ పద్మ, సంగెం స్వామి, జంగిలి రాజేందర్ , కట్కూరి రాజు, బూడిద సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ ప్లాట్లలో పర్యటించిన ఆర్ జి త్రీ జి యం

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లద్నాపూర్ ఫ్లాట్ ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్డు మరియు నిల్వ నీటి సమస్యలను పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ , లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు కలిసి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సింగరేణి జీఎం కు సమస్యలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ జి త్రీ జీఎం సుంకరమధుసూదన్ ఆదివారం లద్నాపూర్ ఫ్లాట్ ప్రాంతాన్ని సర్పంచ్ ల తో కలిసిసందర్శించారు.సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థ పలు చోట్ల పూర్తిగా దెబ్బతినడంతో పాటు రోడ్డు కూడా తీవ్రంగా దెబ్బతిని గుంతలు పడటంతో మురుగు నీరు నిల్వై, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిస్థితిని పరిశీలించారు. డ్రైనేజీ మరియు రోడ్డు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు తక్షణమే మరమ్మతు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, ప్రజల ఆరోగ్యం మరియు రాకపోకల సౌకర్యం దృష్ట్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సమస్యపై స్పందించిన జిల్లా కలెక్టర్ మరియు సింగరేణి ఆర్జీ3 జీఎం కు లద్నాపూర్ ఫ్లాట్స్ లో నివసిస్తున్న ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి అధికారులు కోల శ్రీనివాస్, ఎస్టేట్ అధికారి ఐలయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి రొడ్డ శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నృసింహాలయంలో ప్రత్యేక పూజలు

**దేవాలయంలో భక్తుల సందడి**

ధర్మపురి,ప్రభాతవార్త :





బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అర్చకులు, వేదపండితులు స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో హోమం, అభిషేకం, హారతి తదితర పూజా





కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం తో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి రావడంతో ఆలయంలో భక్తుల సందడి కనిపించింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామి వార్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో క్షేత్రానికి వచ్చిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, ఈవో శ్రీనివాస్, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలం రంగధామునిపల్లి ప్రభుత్వ పాఠశాలలో 2006-07 విద్యాసంవత్సరంలో పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు పాఠశాలలో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. తమకు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం తమకు విద్యాబోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామ్ మనోహర్ రావు, ఉపాధ్యాయులు ఆనందరావు, శరత్, భాగ్యలక్ష్మి ్ర, చంద్రశేఖర్, శ్రీధర్, సంపత్, రమాదేవి, రోహిణి, సరిత, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణ వీరశైవ సమాజం నూతన కార్యవర్గ ఎన్నిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల నూతన వీర శైవ సమాజం అధ్యక్షుడుగా కంది కైలాసం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ప్రధాన కార్యదర్శిగా హద్దునూరి నాగేంద్రం ఎన్నికయ్యారు, గౌరవ అధ్యక్షులుగా ములస్తం శివకుమార్ ఉపాధ్యక్షులుగా సూరం వీరయ్య గుంటిమఠం నిరంజన్ కోశాధికారిగా సిద్ధాంతి శ్రీనివాస్ మరియు సంయుక్త కార్యదర్శులుగా వూడే అవంతిక, అంగడి మఠం చరణ్ కార్యనిర్వాహక కార్యదర్శిగా గంటే మహేష్ ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గా సంఘని సుభాష్, పత్తి రాజన్న, భూలక్ష్మి, సూరం విజయ్ నూతన కార్యవర్గంగా ఎన్నికయ్యారు. కాగా ఎన్నికల నిర్వహణ అధికారిక నేరెళ్ల వెంకట్ వెంకట్ ఎన్నికలు నిర్వహించారు వీర శైవ సమాజం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# తిరుమలలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం 1వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్, మాజీ మంత్రి జి.రాజేశం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం దేవస్థానం అధికారులు కల్పించి నవీఐపీ బ్రేక్ దర్శనంలో పాల్గొన్న ఆయన, స్వామివారి దివ్య రూపమును దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు రాజేశం గౌడ్ కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలను, శేష వస్త్రాన్ని అందజేసి గౌరవించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త గూడాల రాజేష్ కూడా తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రాజేశం గౌడ్ మాట్లాడుతూ స్వామివారి దర్శనం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం సజావుగా సాగేలా సహకరించిన తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు, సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి దయతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం శాంతి సౌభాగ్యాలతో విరాజిల్లాలని జి.రాజేశం గౌడ్, ప్రార్థించారు, అత్యంత వైభవంగా జరిగిన ఈ పర్యటనతో రాజేశం గౌడ్ కుటుంబ సభ్యులు ఆధ్యాత్మిక తృప్తిని పొందారు.

# భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

**- స్వామివారిని దర్శించుకున్న 30వేల మంది భక్తులు**

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భీమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 2గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. 30వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# ధర్మపురి వార్త



## విజ్ఞాన యాత్రలో పెగడపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్రలో భాగంగా ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లాలోని, గద్వాల, కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ మార్కెట్లను సందర్శించి, మార్కెట్లలో రైతుల సౌకర్యార్థం అవలంబిస్తున్న కార్యక్రమాలను మార్కెట్ల కార్యదర్శులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, పాలకవర్గ సభ్యులు, చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్, అజ్మీరా అంజన్న నాయక్, లింగంపెల్లి మహేష్, ఒరుగల అరుణా శ్రీనివాస్, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సాయం అందించిన సర్పంచ్

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన జోష్ణ మధుల వివాహం ఈనెల ఎనిమిదో తేదీన జరుగుతుండగా వివాహానికి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, నరసిం హుని పేట గ్రామ సర్పంచ్ సంధి రాజమణి మల్లారెడ్డిని ఆహ్వానించగా వివాహ ఖర్చులు నిమిత్తం రూ. 15 వేల16 ఆర్థిక సహాయం అందించారు. వివాహానికి ఆర్థికంగా సహకరించిన సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సంధి రాజమణి మల్లారెడ్డిని వధువు తల్లిదండ్రు లు మండల ఎస్సీ సెల్ నాయకులుసుంకే అంజయ్య వెంకటవ్వ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల విజేతలకు ఘన సన్మానం

జగిత్యాల ,రూరల్ ప్రభాతవార్త:జగిత్యాల స్థానిక పుల్లూరి నారాయణ దాసు ఆశ్రమంలో వాణి నగర్ పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి శ్రీనివాస్‌తో పాటు, వివిధ వార్డుల నుండి కౌన్సిలర్లుగా ఎన్నికైన ప్రశాంత్ రావు12వ వార్డు, జుంబర్తి జమున, 27వ వార్డు, బైరినేని భాగ్య, 28వ వార్డు, తోపారపు లావణ్య, 29వ వార్డు లను సేవా సమితి సభ్యులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సమితి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాణి నగర్ పద్మశాలి సేవా సమితి సభ్యులు, కుల బాంధవులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తో సాకారమైంది

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త :





పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..ఆదివారం కోనరావుపేట మండలం మర్తనపేట, మల్కాపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం మామిడిపల్లి గ్రామంలో చిన్నన్న పెద్దన్న మల్లికార్జున స్వామి వారి కళ్యాణం సందర్భంగా నిర్వహించిన నల్ల పోచమ్మ బోనాల పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు సొంత ఇల్లు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నివాస సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు..లబ్ధిదారులు కొత్త ఇళ్లలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామని,ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ విచారణతో అర్హులకు న్యాయం జరిగేనా?

- మూడేళ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కై అర్హుల ఎదురుచూపులు
- పంపిణీ చేసినవి 122, పంపిణీ చేయాల్సినవి 38 ఇండ్లు
- సమగ్ర విచారణతో అనర్హుల జాతకాలు బహిర్గతం అయ్యేనా?

గంభీరావుపేట, ప్రభాతవార్త:





విజిలెన్స్ విచారణతో అర్హులకు న్యాయం జరిగే నా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మూడేళ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కై అర్హులు ఎదురుచూస్తున్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై విజిలెన్స్ అధికారులు శనివారము విచారణ చేపట్టడంతో ఏళ్ల తరబడిగా ఇండ్లు లేక సొంతింటి కళ నెరవేరేనా అని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. మండల కేంద్రంలోని బీసీ కాలనీలో 160 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి అందులోని 122 మంది లబ్ధిదారులకు బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా సెప్టెంబర్, 23 సంవత్సరంలో పట్టాలు అందజేశారు. అనర్హులకు ఇల్లు కేటాయించారని, పట్టాలు పంపిణీ జరిగిన రోజు నుండి అర్హులైన లబ్ధిదారులు పలుమార్లు రోడెక్కి ఆందోళనలు చేపట్టారు. అర్హులై ఎంపిక చేసిన జాబితా ముందుగా ప్రకటించాల్సిన అప్పటి తహసిల్దార్ చివరి వరకు లబ్ధిదారులకు వివరించకుండా గోప్యంగా ఉంచారన్న ఆరోపణలు వినిపించాయి. బీసీ కాలనీలో 122 లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయగా, మిగిలిన 38 ఇండ్లు నేటి వరకు పంపిణీకి నోచుకోలేదు. అప్పటి నుండి నేటి వరకు నిరుపేద మహిళలు ఇండ్ల పట్టాల పంపిణీకై పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగిన న్యాయం మాత్రం జరగలేదు. అధికారంలోని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గత ఏడాది మండల కేంద్రానికి విచ్చేయగా ఇల్లు లేక కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నామని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించి న్యాయం చేయాలని కోరుతూ విన్నవించారు. తక్షణం స్పందించిన ప్రభుత్వ విప్ ఇండ్లు లేని వారికి న్యాయం చేయాలని కోరుతూ అధికారుల ఆదేశించిన నేటి వరకు ఆశించిన ఫలితం కనిపించలేదు. పట్టాలు పంపిణీ చేయగా మిగిలిన 38 ఇండ్లు నేటి వరకు పంపిణీకి నోచుకోవడం లేదు. పంచాల్సిన ఇళ్లలో ఎవ్వరికి వారు నివాసముంటున్న చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. బీసీ కాలనీలో పంపిణీ చేసిన ఇండ్ల పట్టాలలో సగం మందికి పైగా అనర్హులకు కేటాయించారని అర్హులైన లబ్ధిదారులు గతంలో పలుమార్లు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పై సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించలేదు. డబుల్ ఇండ్ల కేటాయింపుపై విజిలెన్స్ అధికారుల బృందం వివరాలు సేకరించే కార్యక్రమం చేపట్టడంతో ఇప్పటికైనా అర్హులకు న్యాయం జరిగేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇకపోతే ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో అప్పటి బి ఆర్ఎస్ ప్రభుత్వము ఇండ్లు మంజూరు చేయగా, ప్రస్తుతం పట్టాలు పొందిన పలువురు ఇండ్ల లో నివసించకపోవడం, తమ ఇండ్లను అద్దెకివ్వడం, లోలోపల అమ్ముకోవడం జరుగుతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీసీ కాలనీలోని డబుల్ ఇండ్ల కేటాయింపు పై సమగ్ర విచారణ జరిపిన పక్షంలో అర్హులకు న్యాయం జరిగే అవకాశాలు లేకపోలేదు. డబుల్ ఇండ్ల కేటాయింపు మొదలుకొని అర్హులకు అన్యాయం జరిగిందని గొంతెత్తి ప్రశ్నించినవారు విజిలెన్స్ విచారణతో పట్టాలు పంపిణీ చేసిన, పంపిణీ చేయాల్సిన వాటిపై ఎంత మేరకు న్యాయం చేకూరుస్తారన్నది వేచి చూస్తే కానీ కలిసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## అలరించిన అల్ఫోర్స్ సారంగ్

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ నెక్స్ట్ జెన్ పాఠశాల మైదానంలో ఆదివారం సారంగ్ పేరుతో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి, 24వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి, ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. రామకృష్ణ ముఖ్య



అతిథులుగా హాజరయ్యారు.సరస్వతి మాతకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.విద్యార్థులకు ప్రోత్సాహం, చదువుపట్ల శ్రద్ధ అవసరమని వక్తలు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు మొబైల్‌కు దూరంగా ఉండి పుస్తక పఠనాన్ని అలవర్చు కోవాలని నరేందర్ రెడ్డి సూచించారు. అనం తరం విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్నకు కుటుంబ సమేతంగా
# మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే

- పెద్దపల్లి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి
- ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల,ప్రభాతవార్త:





పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి వారికి ఆదివారం పావని దంపతులు కుటుంబ అలాగే సపరివార సమేతంగా తమ ఇంటి ఇలవేల్పు అయిన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆలయానికి ముందుగా వచ్చిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు అనంతరం స్వామివారి కి అభిషేకం చేశారు తదుపరి పట్నాలు వేసి, బోనాలు చెల్లించి స్వామివారిని కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే విజయరమణా రావు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నాడు అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య ఆలయ ఈవో సదయ్య ప్రధాన అర్చకులు శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, ఈవో సదయ్య, డైరెక్టర్లు కట్కూరి సమ్మిరెడ్డి , కొండ శ్రీనివాస్ గౌడ్ జంగం కొమురయ్య, ఉప్పుల శ్రావణ్ కుమార్, తాళ్లపల్లి శ్రీనివాస్, గంట రమేష్, జీలక రవి, మనోహర్ రావు, సామల యమున హరికృష్ణ, ఈరవేణి రవి, తీర్థాల రాజారామ్, ప్రధాన అర్చకులు ధూపం వీరభద్రయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రావు, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణను
# సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు కేసీఆర్

**–చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

మల్యాల /ప్రభాతవార్త

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణను సస్య శ్యామలం చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు, ఆదివారం మల్యాల మండలం రాంపూర్ రివర్స్ పంపు హౌస్ వద్ద స్థానిక బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి కుంకుమ పూలతో జలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడారు, ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని అందులో అంతర్భాగమే ఎస్సారెస్పీ పునర్జీవమని, దాని ఫలితంగానే ఎగువ ప్రాంతానికి రైతులకు సాగు, తాగునీరు అందుతున్నాయన్నారు, ఎస్సారెస్పీ పునర్జీవ పథకాన్ని మొదలు పెట్టడంతో పాటు వరద కాలువలకు 34 తూ ములను ఏర్పాటు చేసి చెరువులను నింపడం మొదలుపెట్టగా నేడు పరివాహక ప్రాంతాల గ్రామాలలో జలకల సంతరించుకొని రూపురేఖలు మారిపోయాయని దీని ఘనత కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు,

